
# చికెన్ వ్యాపారులకు మార్జిన్ సెగ..

- జిల్లావ్యాప్తంగా చికెన్ షాపులు బంద్
- మాంసాహార ప్రియులకు చేదు కబురు
- సరైన కమిషన్ లేక వ్యాపారం నడవడం లేదంటున్న దుకాణదారులు



వివరాలు 3లో...




# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | గురువారం | 02 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 20




# ఆయిల్‌ఫామ్ రైతుకు ధరహాసం

## రికార్డు స్థాయికి గెలల ధర

10 లో

## విభజన హామీలు

# అమలు చేయాలి

- తెలంగాణకు న్యాయం చేయండి
- బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి
- ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి
- ఆంధ్రాలో కలిసిన 4 గ్రామ పంచాయతీలను తిరిగి ఇచ్చేయండి
- కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలి
- కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలి
- లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం బ్యూరో):** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎన్ఐటి, ఐఐఎం, ఐఐఎస్ఇఆర్, సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఖమ్మం జిల్లా ప్రస్తావన**

మహబూబ్నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన 20లో..

# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

- కలెక్టర్ అంకిత్ ఆగ్రహం
- పలు పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

10 లో



# సంతలకు లేదు చింత..

- ఛత్తీస్‌ఘడ్ లో జోరుగా వారాంతపు సంతలు
- అంగడి సరుకుగా సెల్ ఫోన్ల విక్రయాలు
- వస్తు మార్పిడితో చింతపండు కొనుగోలు
- సంబరంగా సంతలకు వస్తున్న ఆదివాసీలు
- జోరుగా సాగుతున్న వ్యాపారాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు



వివరాలు 13లో..

- 'మనం' పరిశీలనలో అసక్తికర విషయాలు వెల్లడి

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాథపాలెం

## పూలే అంబేద్కర్ జయంతుల స్ఫూర్తితో
# కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు

**ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించండి**
**దళిత క్రైస్తవులు ఎస్సి హోదా పై సుప్రీమ్ తీర్పు పున:సమీక్షించాలి**
**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** 78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని, సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొదించడానికి ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు సుందరయ్య భవన్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కులరహిత సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లాఉపాధ్యక్షులు పాపిట్ల సత్య నారాయణ అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవిపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఏప్రిల్ 11 జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని కులరహిత సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావాలని అయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు 10000చొప్పున దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు. పుట్టుకతో వచ్చే కులం కులవివక్ష అంటరానితనం కొనసాగుతూ మతం మారారనే పేరుతో దళితులకు ఎస్సి హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు రావడం దళితులపై ముప్పేట దాడి చేయడమేనని అన్నారు మతకోణంలో తీర్పులు రావడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు రాజ్యాంగంలోని 25 ఆర్టికల్ 15 ఆర్టికల్ ను ఈ తీర్పు అవమానిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బెంచ్ కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు కులరహిత సాంస్కృతిక ఉద్యమాలలో కుల వివక్ష, అంటరానితనాన్ని వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కవులు కళాకారులు మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర బడ్జెట్ లో దళితులను భారీ ద్రోహానికి గురి చేసిందని, గత బడ్జెట్లో 40,000 కోట్ల రూపాయల కేటాయిస్తే ఈ బడ్జెట్లో కేవలం 11784 కోట్లు మాత్రమే కేటాయించి 70% నిధులు భారీ కోత విధించి దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు గత బడ్జెట్లో కేటాయించిన వాటిలో 3200 కోట్ల రూపాయలు దారి మళ్లించారని విమర్శించారు. మొత్తం బడ్జెట్ కేటాయింపులు విడుదల ఖర్చు పైన శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, ప్రముఖ అంబేద్కర్ వాది గుంతేటి వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస రావు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డి, ఎండి బషీర్, దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్నేకంటి రామారావు, కొలుపులు కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీర రాఘవులు, డివైఎఫ్ఐ రాష్ట్ర జిల్లా కార్యదర్శి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీను, నకిరేకంటి చిరంజీవి, జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ ,ఎస్కే సైదులు, వర కుమార్, పోతరాజు జార్జి ,పగిడిపల్లి వెంకట్రావు, ఆరెంపుల ఉప్పలయ్య, మేడి భిక్షం, దాట్ల రాంబాబు, మేడి రవి. సుభాష్, కిరణ్, ఎస్ రాంబాబు, నాగరాజు, రామనాథం, స్టాలిన్, హెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## త్రివేణిలో అంధత్వ నివారణ వారోత్సవాలు

**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో అంధత్వ నివారణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి 7 వ తారీకు వరకు అంధత్వ నివారణ వారోత్సవాలు పాఠశాలలో జరుపుతామని, ఇలాంటి అవగాహన సదస్సులు ప్రతినెల జరుపుతూ పిల్లలకి అవసరమైన సలహాలు సూచనలు ప్రముఖ డాక్టర్ల ద్వారా తెలియజేస్తామని తెలిపారు . అదేవిధంగా ప్రముఖ కంటి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నంద నందన్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు దీర్ఘ దృష్టి, హ్రస్వ దృష్టికి సంబంధించి పలు సూచనలు చేశారు అలాగే ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా దృష్టిని పెంచుకోవచ్చని తద్వారా దృష్టిలోపం లేకుండా చూసుకోవచ్చని తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మనకున్న పంచ జ్ఞానేంద్రియాలలో కన్ను అతి ముఖ్యమైనదని, అలాగే ప్రతి ఒక్కరు కూడా చరవాణి వాడేటప్పుడు స్క్రీన్ టైం తక్కువ చేసుకున్నట్లైతే కంటి చూపు మెరుగవుతుందని తెలియజేశారు. ఈ వారోత్సవాలలో పాఠశాల సీ ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా జైలు వద్ద ఖైదీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహణ



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా జైలు వద్ద ఖైదీల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్ ను బస్తీ దవాఖాన రామన్నపేట సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, నర్సింగ్ ఆఫీసర్, ఎం వి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య పర్యవేక్షకుడు మాణిక్యం, ఎ ఎన్ ఎం చిలకమ్మ, జైలు వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది సహకారం అందించారు. ఈ మెడికల్ క్యాంప్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సందర్శించి ఖైదీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఖైదీలకు అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** తల్లాడ మండలం కలకొడిమకు చెందిన, ప్రైవేట్ న్యూస్ వెబ్సైట్లో డెస్క్ జర్నలిస్టూ పని చేస్తున్న పాపినేని అనంతలక్ష్మి భర్త నాగేశ్వరరావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్లో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా అనంతలక్ష్మిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె భర్త మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

**–ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ప్రారంభించిన బాగం**



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పని చేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణను రూపొందించుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుంచి 10 రోజుల పాటు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఖమ్మం టూటౌన్ పరిధిలో హేమంతరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా మౌలిక వసతుల కల్పనలో విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా పట్టణ పేదలు తీవ్ర ఇబ్బందులు –పడుతున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం సంపన్న వర్గాల కోసమే పని చేస్తుందని యుద్ధం పేరుతో –ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తున్నా మౌనంగా చూస్తుంది తప్ప నివారణ చర్యలు చేపట్టలేదని హేమంతరావు తెలిపారు. –నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాలు వట్టిపోతున్నాయని ఆయన తెలిపారు. కనీస వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాట కార్యాచరణను –రూపొందించుకుని పరిష్కారానికి కృషి చేసేందుకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ –సందర్భంగా ఇంటింటికి తిరిగి సమస్యలను గుర్తించి వివరాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ –సలాం, పోటు కళావతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, ఎస్కె సైదా, వరదా నర్సింహారావు, జ్వాలా నర్సింహారావు, మందా వెంకటేశ్వర్లు, మాడుగుల నాగేశ్వరరావు, చానా తదితరులు పాల్గొన్నారు.

# శభాష్..! ఎక్సైజ్ పోలీస్ !!

## నాటు సారా కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల మెరుపు దాడులు

## అక్రమ దందాలను అరికట్టడంలో ముందున్న నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ శాఖ

## అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న సీఐ సుంకర రమేష్, ఎస్ఐలు లతా, పృథ్వీ

## నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ శాఖ పనితీరును మెచ్చి అనేక అవార్డులు, రివార్డులు, పథకాలు









**కూసుమంచి ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాలోనే నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ శాఖ ఒక ప్రత్యేక స్థానాన్ని గుర్తింపును పొందినది, నేలకొండపల్లి ఎక్సైజ్ శాఖ సిఐ సుంకరి రమేష్, ఎస్సైలు లతా, పృద్విల ఆధ్వర్యంలో ఆ శాఖ తమ పరిధిలో గల మండలాల్లో గ్రామాల్లో అక్రమ సారా వ్యాపారాన్ని అరికట్టంలో ముందు ఉన్నది, పక్క జిల్లా అక్రమ వ్యాపారుల గుండెల్లో గులుబుట్టిస్తున్న నేలకొండపల్లి ఎక్సైజ్ సిబ్బంది ఖమ్మం జిల్లాకు పక్కనే గల సూర్యాపేట జిల్లా, మహబూబాద్ జిల్లా పరిధిలో గల కొంతమంది అక్రమ దొంగ వ్యాపారులు నిషేధిత పదార్థాలను అమ్ముతున్న వారి గుండెల్లో నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ శాఖ వారు గుబులు పుట్టిస్తున్నారు. కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలాల లో తదితర గ్రామాల్లో గల అక్రమ వ్యాపారులు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్లి నిషేధిత పదార్థాలు తెస్తున్నారని తెలిసి పోలీసులు అక్రమార్కులకు గుబులు పుట్టిస్తున్నారు,


**నిరంతరం నిఘా పెట్టి పట్టుకుంటున్న పోలీసులు**

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ వారు నిరంతరం నిఘాపెంచి ఎప్పటికప్పుడు గ్రామాల్లో తిరుగుతూ అన్యాయాలను అక్రమాలను అరికడుతున్నారు. ఇటీవల కాలంలో గత కొన్ని నెలల నుండి నల్లబెల్లాన్ని తిరుమలాయపాలెం. కూసుమంచి. నేలకొండపల్లి మండలాల్లో పెద్ద ఎత్తున పట్టుకొని నిందితులను రిమాండ్కు తరలించారు. అదేవిధంగా పట్టిక. నాటు సారా తదితర వాటిని కూడా పట్టుకొని నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతున్నందున ఎప్పటికప్పుడు అక్రమార్కులు పోలీసుల వలలో చిక్కుతున్నారు. దీనిలో భాగంగానే కూసుమంచి మండలంలో గల గట్టుసింగారం, లోక్య తండా, కోకియా తండా, బికారి తండా, అదేవిధంగా శంకరగిరి తండా, రాజేశ్వరపురం శంకర్ గిరి తండా, నాయక్ గూడెం, తదితర గ్రామాల్లో ఇటీవల పెద్ద ఎత్తున నల్ల బెల్లం తరలిస్తున్న వ్యక్తుల్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుల వద్ద నుండి నల్ల బెల్లం. పట్టిక. వాహనాలు. నాటు సారా తదితరాలు స్వాధీనం చేసుకొని చట్ట ప్రకారం నిందితులను రిమాండ్ కు తరలించారు.

**ఎక్సైజ్ పోలీసుల కృషికి అవార్డులు, రివార్డులు**

నేలకొండపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసుల కృషిని గుర్తించిన జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు వారి శ్రమకు, కష్టానికి, కృషికి ప్రతిఫలంగా అవార్డులు, రివార్డులు ప్రకటించి ఇచ్చినారు, అదేవిధంగా వారిని అభినందించి, వారి కృషికి పట్టుదలకు సెల్యూట్ చేస్తూ, నిరంతరం ఇదే విధంగా ప్రజాసేవ చేయాలని సూచించారు. నిరంతరం ఇదే విధంగా ప్రజా సేవ చేయాలని ప్రజల ఆకాంక్ష నేలకొండపల్లి పరిధిలోగల ఎక్సైజ్ శాఖ పోలీసులు కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినారు, దాన్లో భాగంగా మత్తు పదార్థాల అక్రమ రవాణాన్ని అరికడుతున్నారు, ఈ ప్రక్రియలో భాగంగా అక్రమ మద్యం అమ్మకాలు, డ్రగ్స్ రవాణాపై నిగా పెట్టి ఎవరైనా నేరస్తులు దొరికితే కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నిరంతర కార్యక్రమంలో నేలకొండపల్లి సీఐ సుంకరి రమేష్, ఎస్ఐలు లత, పృద్వి మరియు తోటి సిబ్బంది శ్రీనివాస్, రామారావు, వెంకటేశ్వర్లు, లాలు, హరీష్, బలరాం, సునీత, శ్రీలక్ష్మి, సంపూర్ణ, వినీత్, తదితరులు పాల్గొంటున్నారు. వీరి యొక్క కృషికి, పట్టుదలకు పాలేరు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ, నిరంతరం ఇదే విధంగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన భూ వివాదం





**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్)** ఖమ్మం రూరల్ మండలం, చింతపల్లి గ్రామ పరిధిలో భూమి వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. ఆరేకోడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ ఉన్న 402లో అసలు లేని భూమిని ఉన్నట్టుగా సృష్టించి, కొత్తగా 402/ఆ3/1 గా నమోదు చేసి పట్టాదార్ పాస్‌బుక్ జారీ చేయడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చింతపల్లి గ్రామానికి చెందిన ఆరెంపుల వీరభద్రం తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెం. 402/ఆ3లో 0-07 ఎకరాల భూమి తనకు 2022లో తన తండ్రి నుండి బహుమానంగా వచ్చి అప్పటి నుంచి తన స్వాధీనంలో ఉంది. అయితే, అదే భూమిని ఆధారంగా తీసుకుని ఎలాంటి సరైన భౌతిక ఆధారాలు లేకుండానే ఆరెంపుల ఉప్పలయ్య పేరిట 30-08-2024న అక్రమంగా పట్టాదార్ పాస్‌బుక్ జారీ చేయబడిందని ఆరోపించారు. ఇటీవల రాత్రి సమయంలో జేసీబీలతో భూమిని చదును చేయించడంతో వివాదం మరింత ముదిరింది. దీనిపై ప్రశ్నించగా గొడవకు దారితీసినట్లు సమాచారం. స్థానికులు రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ విషయంపై బాధితుడు ఇప్పటికే 24-03-2025 గ్రీవెన్స్ ఫిర్యాదు 10-04-2025 తహసీల్దార్‌కు మెమో 16-04-2025 పోలీస్ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయాడు. తరుణతరం మరోసారి ప్రజావాణి వారిని ఆశ్రయించగా.. మళ్లీ తాసిల్దార్ కి ఒక నెంబర్ ద్వారా సమాచారాలు అందించగా అక్రమంగా జారీ చేసిన పాస్‌బుక్‌ను వెంటనే రద్దు చేసి, తన భూమిని రక్షించాలని బాధితుడు అధికారులను కోరుతున్నాడు. ప్రజావాణిలో ఫిర్యాదు నమోదు ఖమ్మం రూరల్‌లో విచారణకు ఆదేశాలు ఏ.వీరభద్రం ఇచ్చిన ఫిర్యాదు ప్రజావాణిలో నమోదు అయింది. సంబంధిత ఫిర్యాదుకు కె హెచ్084/ఈ/2025/00085 నంబర్ కేటాయించగా, దీనిని తహసీల్దార్ కార్యాలయం, ఖమ్మం రూరల్‌కు పంపించారు. అధికారుల ఆదేశాల మేరకు ఫీల్డ్ ఇన్క్వైరీ (ఎఫ్ ఐ) చేపట్టి, 7 రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని సూచించారు. విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకునే అవకాశముంది. స్థానికంగా ఈ వ్యవహారం ప్రాధాన్యత సంతరించుకోవడంతో, బాధితుడు న్యాయం కోసం ఎదురుచూస్తున్నాడు.

# మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## తమ్మినేని పరామర్శించిన ఎన్టీఆర్ ఫౌండేషన్ బాధ్యులు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రంను నేలకొండపల్లి ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని వారి స్వగృహం తెల్లారిపల్లిలో పరామర్శించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకొని డిశ్చార్జి అనంతరం స్వగ్రామం తెల్లారిపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. ప్రస్తుతం తమ్మినేని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడంతో మరి కొద్ది రోజులలో తిరిగి ఆయన పార్టీ కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని, జిల్లాలో పార్టీ పూర్వ వైభవం సాధించేందుకు పార్టీ శ్రేణులకు అవసరమైన దిశా నిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. తమ్మినేని పరామర్శించిన వారిలో ఎన్టీఆర్ ఫౌండేషన్ బాధ్యులు పార్టీ నాయకులు చెరువు నరసింహారావు, గుత్త లక్ష్మీనరసయ్య, ఎస్కె జమాల్, మంకెనపల్లి నరసింహారావు, ఎస్ కె అబ్దుల్ ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనలో.. బీసీలను ప్రత్యేకంగా లెక్కించాలి

### బీసీ జాక్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కాంపాటి వెంకట్



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 1 (మనం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న కూల గణనలో బీసీలను ప్రత్యేకంగా లెక్కించాలని బీసీలకు రావలసిన న్యాయమైన హక్కులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని బీసీ జాక్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కాంపాటి వెంకట్ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న కులగనలలో బీసీలను ప్రత్యేకంగా లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగనలలో బీసీల లెక్క తేల్చకుంటే కులగనను బహిష్కరిస్తామని హెచ్చరించారు.జంతువులు, వాహనాలను, ఇళ్లను లెక్కించే కేంద్ర ప్రభుత్వానికి బీసీల కుటుంబాలను ఎందుకు లెక్కించ కూడదో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. 33 ప్రశ్నలతో కూడిన గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం 12 కాలాన్ని ఎస్టీ నా/ ఎస్సీ నా /ఇతరులా అని ఉన్నది తప్ప బీసీల ఉసే లేదు. బీసీల కాలాన్ని చేర్చకపోతే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీలందరూ ఏకమై కులగలను బహిష్కరిస్తామని హెచ్చరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీల మీద కపట ప్రేమ తప్ప, బీసీల అభివృద్ధిని కోరుకోవడం లేదని హెచ్చరించారు.

## కేజీబీవీ లో హెల్త్ క్యాంప్



**కూసుమంచి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** కూసుమంచి మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యం నందు బుధవారం ఆర్.బి.ఎస్.కే ఆధ్వర్యంలో బాలికలకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు హిమోగోబ్లిన్, సిపిఆర్, టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బిఎస్కే డాక్టర్.రెహనా సుల్తానా మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనత ఉన్న వారిని గుర్తించి, వారికి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తినాలని సూచిం చారు. అలాగే ప్రతి నెల బ్లడ్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు.రక్తం పెరగడా నికి తినాల్సిన ఆహార పదా ర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే బృందం ఫార్మసిస్ట్ రమేష్ ,ఏఎన్ యం సుజాత,ఎస్.ఓ అజిత కుమారి, కేజీబీవీ ఏఎన్ఎం సరిత,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభించిన యర్రా బాబు



**కొణిజర్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు ప్రారంభించారు. బుధవారం కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ, పేద ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ అవసరం మరింత పెరిగిందన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కమ్యూనిస్టుల వైపు ఆశతో చూస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలలో మరింత మమేకమై పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ల సత్యం, మాజీ ఎంపీటీసీ సైదులు, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కోటేశ్వరరావు, బండారు కృష్ణయ్య, డాక్టర్ గదల శ్రీనివాసరావు, మన్నెం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో నేడు మెగా వైద్య శిబిరం




**ఏన్కూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి భూక్య రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు పంటి సమస్యలు, గర్భిణీలు, ఎముకలు, చిన్నపిల్లలకు, ఎండి జనరల్, కళ్ళ సమస్యలకు వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఈ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం వైద్య శిబిరానికి తీసుకురావాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో పేరు నమోదు చేసుకొను వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తమ వెంట తీసుకుని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆటోపల్టీ : వ్యక్తి మృతి



**కొణిజర్ల, ఏప్రిల్ 01 (మనం న్యూస్):** నిర్లక్ష్యంగా ఆటోని నడిపి ఓ నిండు ప్రాణాన్ని తీసిన ఆటో డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కొణిజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన ఓ కుటుంబం ఆటోని రెంటుకు తీసుకొని ఖమ్మం వెళుతుండగా డ్రైవర్ అతివేగంతో నిర్లక్ష్యంగా వాహనాలను తప్పించబోయి పల్టీ కొట్టడంతో ఆటోలో ఉన్న నంబి పణిధర్ (31) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి కొణిజర్ల ఎస్సై సూరజ్ చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పన్నులు వసూళ్లలో నిర్లక్ష్యం వహించవద్దు

### వైరా మున్సిపల్ ఛైర్‌పర్సన్ చంద్రకళ



**వైరా, ఏప్రిల్ 01 (మనం న్యూస్)** పన్నులు వసూలు విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని, పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బిల్ కలెక్టర్ల్ తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎక్కడ ఎలాంటి అవినీతి లేకుండా మంచి పేరు తెచ్చేందుకు మనందరం కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని పన్నులు వసూల్లో నిర్లక్ష్యం ఆలస్యం చేయొద్దని సూచించారు.

## 5న యాదవ ప్రజాప్రతినిధులకు సన్మానం

### ఖమ్మంలో ఏర్పాట్లు పూర్తి

### ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**కారేపల్లి, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో యాదవ్ సామాజిక వర్గం నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఈనెల 5వ తేదీన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ,జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో 5వ తారీకున రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో జరగబోయే యాదవ్ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్నీ దిగ్విజయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈసన్మాన కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగరేణి మండల కేంద్రంలోని బస్టాండ్ కేంద్రంలో కరపత్రమును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఘన చరిత్ర కలిగిన యాదవ కులం రాజకీయంగా,సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా తెలంగాణలో దాదాపు 18 శాతం ఉన్న యాదవులకు బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న తమకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామన్నారు. మన హక్కులు సాధించుకోవాలంటే పార్టీలకతీతంగా మన పిల్లల భవిష్యత్తు,అభివృద్ధి కొరకు ఏకతాటిపై ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని గుర్తు చేశారు. జిల్లాలోని యాదవ సంఘం నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్లు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు తప్పనిసరిగా భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య,మారబోయిన రాము,డేగల ఉపేందర్, ఇమ్మడి తిరుపతి రావు,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్, బచ్చలకూరి నరేష్, జంగ నరేష్,చెవుల లక్ష్మీనారాయణ,ఇమ్మడి సీత, డేగల సైదులు,రాబోతు నరసింహ, గోసి రమేష్, పాలిక వీరస్వామి,ఎనిక రవి,గడ్డం వెంకటేశ్వర్లు, బోళ్ల రమేష్, కడారి వెంకట్, మేకల కుమార్, గడ్డమీది శ్రీను, తోకల సాయి,మేకల హరీష్, జంగ మధు,ఏర్నాగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కల నెరవేరిన శుభవేళ...

### 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య కృషితో

### 20 ఏళ్లుగా చీకటి వీధిలోనే...!

### వీధిలైట్ల ఏర్పాటుకు కృషి చేసిన చిలకా చిన్నకోటయ్య కు ధన్యవాదాలు...



**వైరా ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డు బంకు కాలనీలో వీధి దీపాలు లేక 20 ఏళ్లుగా ఆ కాలనీవాసులు ఇబ్బందులు గురవుతున్నారు. ఆ వీధి విద్యుత్ కాంతుల వెలుగు జాడ లేక.. చీకట్లోనే మగ్గుతున్నారు. ఆ కాలనీ కుటుంబాల చుట్టూ ఉన్న చెట్టు పుట్టల నుండి. విష సర్పాలు సంచారంతో బిక్కు బిక్కున జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నూతనంగా ఎన్నికైన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వారు పడుతున్న ఇబ్బందులను.. గుర్తించి మానవత్వంతో స్పందించారు. వీధి దీపాలు వెలిగించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీధి దీపాల ఏర్పాటుకు కావలసిన సామాగ్రిని సమకూర్చారు. ఎట్టకేలకు చిలకా చిన్న కోటయ్య కృషితో ఆ వీధిలో వీధి దీపాల వెలుగుతో ఆ వీధి లోనే కుటుంబాల కళ్ళల్లో వెలుగు కాంతులు విరజిల్లాయి. కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వీధిలోని లైట్లను స్విచ్ ఆన్ చేసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. 20 ఏళ్లుగా తాము పడుతున్న పరిస్థితిని గుర్తించి,సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్యకు ఆ వీధి కుటుంబాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా అధైర్య పడకండి

### మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 1 (మనం న్యూస్)** ప్రభుత్వం లేనంత మాత్రాన కార్యకర్తలు అధైర్య పడద్దని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు, గోల్ తండా, రాజారం, గ్రామాలలో పలువురిని పరామర్శించారు. పిండిప్రోలు గ్రామంలోని ఉప సర్పంచ్ చామకూరి రాజు కూతురు చామకూరి విజయ ఫ్రూటీ కి ఇటీవల శాస్త్ర చికిత్స చేసుకోగా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గోల్ తండా లో మాజీ సర్పంచ్ బానోత్ పంతులు నాయక్ గుండెపోటుతో మృతి చెందగా అతని కుటుంబాన్ని ప్రారంభించారు. అనంతరం రాజారం గ్రామంలో మెట్టు వెంకన్న భార్య రాధా ఒకే వారం వ్యవధిలో ఇద్దరు గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరమశించారు. అనంతరం హస్నాబాద్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ తరఫున గెలుపొందిన సర్పంచ్లను ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సందర్భంగా హుస్నాబాద్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అరాచకాలను ఘర్షణలను ఆయనకు వివరించారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఎవరు తొందరపడద్దని అధికారం ఎవరికి చేస్తాం కాదని త్వరలో మనమే అధికారంలోకి వస్తామని ఆయన వివరించారు ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని ఎవరు తొందరపడి ఘర్షణలకు పాల్పడుద్దని బిఆర్ఎస్ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, మండల పార్టీ కార్యదర్శి దేవరం దేవేందర్ రెడ్డి, నూతన సర్పంచులు కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి, బోడ మంజూ రవి, ఉపసర్పంచ్ లు చామకూరి రాజు, షేక్ చందు, పరికపల్లి చంద్రశేఖర్ అసలాది ముత్తయ్య చామకూరి శరత్ చామకూరి సునీల్ చిట్టి మాజీ సర్పంచ్ లు బోడ మంచ నాయక్, బండ్ల సురేష్ ఆలస్యం నాగేశ్వరావు, తమ్మెర రామ్మోహన్ రెడ్డి, బానోతు రంగా, మాజీ ఎంపిటిసి శంకర్, తీగల మేఘనాధరావు కొవ్వూరి సందీప్ రెడ్డి మోటపోతుల పెద్ద శ్రీను మోట పోతుల చిన్న శ్రీను మాగి వెంకన్న తండా అంజయ్య పల్లి వినోద్ పల్లి అశోక్ పల్లి నవీన్ వేల్పుల సైదులు ఉన్నం వెంకటేశ్వర్లు జక్కుల యాదగిరి పాసినేని శ్రీను కొత్తపల్లి మహేష్ జెప్పుల సీతారాములు బానోత్ వెంకన్న సైదా సయ్యద్ హుస్సేన్ సయ్యద్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**అక్రమ బెట్టింగ్‌లపై కఠిన చర్యలు తప్పవు**

**ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై పోలీసులు నిఘా**

**సమాచారమిస్తే వెంటనే చర్యలు**

**ఎస్పై రమేష్ కుమార్**



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** దేశవ్యాప్తంగా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల జోరు కొనసాగుతున్న వేళ యువత అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు ఆకర్షితులవకుండా జాగ్రత్తగా ఉండాలని భద్రాచలం ఎస్పై రమేష్ కుమార్ గట్టిగా హెచ్చరించారు. క్రికెట్ మ్యాచ్‌ల సమయంలో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రూపాల్లో జరుగుతున్న బెట్టింగ్‌లు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బెట్టింగ్ రాకెట్లపై దృష్టి సారించినట్లు తెలిపారు. సోషల్ మీడియా, యాప్‌ల ద్వారా జరుగుతున్న అక్రమ బెట్టింగ్‌లను గుర్తించేందుకు సైబర్ విభాగం సహకారంతో చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. యువత తాత్కాలిక లాభాల కోసం బెట్టింగ్‌లకు పాల్పడి తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకోకూడదని సీఐ సూచించారు. ఇలాంటి వ్యసనాలు వ్యక్తిగత జీవితం, కుటుంబ పరిస్థితులను దెబ్బతీస్తాయని, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చట్టపరమైన ఇబ్బందులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బెట్టింగ్ కార్యకలాపాలు పూర్తిగా చట్ట విరుద్ధమని, అందులో పాల్గొన్న వారు, నిర్వహించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పై రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఐపీఎల్ ఉత్సాహాన్ని ఆరోగ్యకరంగా ఆస్వాదిస్తూ, చట్టబద్ధ మార్గాల్లో వినోదాన్ని పొందాలని సూచించారు.

# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదు

**నాలుగు లేబర్ కోడ్ ల ను ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్**




**మధిర టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆల్ అమాలి కార్మికులు ధర్నానిర్వహించార. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు పరచాలని సిద్ధం చేసిందని దానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తమ ప్రభుత్వం అమలు జరపపోదని అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు. ఆ రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలుపరచాలా, వద్దా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, నామాల శ్రీను, ఎర్రబోయిన రాము, సుకూర్, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బండారు

**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మండల పరిధిలో బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 14 సంవత్సరాల నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం ప్రారంభించారు. డాక్టర్ ప్రశాంత్, గ్రామ సర్పంచ్ బలుసుపాటి జయరాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో టీకా వేసి సర్టిఫికెట్ అందించారు. మధిర మార్కెట్ చైర్మన్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్య,వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిందని అందుకు నిదర్శనం ఈ మండలంలోని బనిగండ్లపాడు పి హెచ్ సి తోపాటు ఎర్రుపాలెం మండల కేంద్రంలో కూడా 22 కోట్ల రూపాయలతో మరో హెల్త్ సెంటర్ ని మంజూరు చేశారని పేదలకు 5 లక్షల నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచారని ప్రతి పేదవాడికి కార్పొరేషన్ వైద్యం అందించే దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అందుకు అనుగుణంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా ఉండి వైద్య రంగానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చారని అన్నారు వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# మనం మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

# మధిర బార్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం



**మధిర టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మధిర బార్ అసోసియేషన్ కు నాతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం మధిర రిక్రియేషన్ క్లబ్ లో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి దీప్తి వేముల వైరా ఎసిపి సారంగ పాణి, సిఐ మధు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భట్టి కృషితో కోర్టు నూతన భవనాల నిర్మాణం వేగంగా జరుగుతున్నదని, పేదలకు, కక్షిదారులకు న్యాయం అందించటంలో బార్ లోవున్న న్యాయవాదులందరూ సహకరించాలని కోరారు. అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. బార్ అధ్యక్షునిగా ఎన్నికైన చావలి రామరాజు, కార్యదర్శి జ్ఞానేశ్ కు శాలువా కప్పి సత్కరించారు. 16వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు(బాబు), ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ కూడా రామరాజు కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# యువజన సంఘం బలోపేతమే లక్ష్యం

**అఖిలభారత యువజన సమాఖ్య**



**చింతకాని, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** చింతకాని మండలం రాఘవపురం గ్రామంలో అఖిలభారత యువజన సమాఖ్య గ్రామ శాఖ మహాసభ యువజన సంఘం జిల్లా కోశాధికారి కొల్లి రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి మహేష్ మాట్లాడుతూ మండలంలో యువజన సంఘం బలోపేతమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేసి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు, చెడు వ్యసనాలకు యువకులు దూరంగా ఉండాలని కోరారు, యువజన పథకాన్ని కొల్లి రవి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్, జిల్లా సహాయ కార్యదర్శి చింతాల రమేష్, నాయకులు మామిళ్ళపల్లి రాజేష్, కనపర్తి సత్యనారాయణ, వడ్డే వీర కృష్ణ, చలమల అనిల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్కే రహీం పాషా, కార్యదర్శిగా కొత్తకొండ మురళి, 8 మంది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మండల పరిధిలో పెద్ద గోపవరం గ్రామంలో భాగముగా జరగబోతున్న గ్రామసభ కు ఆహ్వాన పత్రం సర్పంచ్ లక్కిరెడ్డి చెన్నమ్మ, గ్రామ కార్యదర్శి వైస్ సర్పంచి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆత్మ కమిటీ మెంబర్ గ్రామ పాలకవర్గం యొక్క ఆధ్వర్యంలో గ్రామసభ ఆహ్వాన పత్రం పంపిణీ చేశారు.

# మనం



# సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

## పన్నులపై ఫిర్యాదులు రావడంతో తనిఖీ...



**సత్తుపల్లి రూరల్ ఏప్రిల్ 01, (మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపాలిటీలో ఇంటి, నీటి పన్నుల వసూళ్లలో అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. రెవెన్యూ, శానిటరీ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఉద్యోగులను విచారించి, రికార్డులను పరిశీలించారు. తనిఖీలు పూర్తయిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు..

## సత్తుపల్లి డిపోలో మహాలక్ష్మి పథకం సంబరాలు...



**సత్తుపల్లి రూరల్, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రూ. 10,000 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం సత్తుపల్లి బస్టాండ్‌లో సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. పథకం అమలుపై మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

## 10వ వార్డులో డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రెహానా కమల్ పాషా



**సత్తుపల్లి టౌన్ ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కొనసాగుతున్న డ్రైనేజీ పూడికతీత, క్లీనింగ్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ రెహానా కమల్ పాషా బుధవారం పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ఈ పనులను చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. డ్రైనేజీలలో మురుగునీరు సాఫీగా వెళ్లేలా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సిబ్బందిని, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి గోపాలరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రావు పాల్గొని పనుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను కూడా పూర్తి చేస్తామని అన్నారు .ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో అంకమ్మ జాతర ప్రారంభం..

**తల్లాడ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తోరణాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు రోజులు పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులను పూర్తి చేశారు. అంకమ్మ మహాలక్ష్మమ్మలను ఊరేగింపు నిర్వహించారు. చివరి మూడు రోజులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చివరి రోజు జాతర వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## 22వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**సత్తుపల్లి టౌన్ ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** పట్టణంలోని ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మున్సిపల్ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రెహానా కమల్ పాషా అన్నారు. బుధవారం ఉదయం ఆమె పట్టణంలోని 22వ వార్డులో విస్తృతంగా పర్యటించి, స్థానిక పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. వార్డు పర్యటనలో భాగంగా చైర్‌పర్సన్ రెహానా కమల్ పాషా వార్డు సభ్యులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. నివాసాల మధ్యకు వెళ్లి మౌలిక సదుపాయాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: డ్రైనేజీ వ్యవస్థ: మురుగునీటి కాలువల పూడికతీత పనులను సత్వరమే చేపట్టాలని, అవసరమైన చోట కొత్త డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పారిశుధ్యం: చెత్త సేకరణ ప్రతిరోజూ క్రమం తప్పకుండా జరగాలని, వార్డులో ఎక్కడా చెత్త నిల్వలు ఉండకూడదని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా: ఎండలు పెరుగుతున్న దృష్ట్యా, వార్డులో తాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వార్డు సభ్యులు విన్నవించిన సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. "ప్రజల చెంతకే పాలన అందించాలనే ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని, వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని" ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రద్దును సహించేది లేదు: సిఐటియు హెచ్చరిక

### నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

### కేరళ తరహాలో తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలి

### స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు నిరసన




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** స్వాతంత్ర్య కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే ఊరుకునేది లేదని సిఐటియు జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మోరంపూడి పాండురంగారావు, జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి ఏప్రిల్ 1 నుండి అమలు చేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ తీర్మానం: కేరళ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసిన విధంగానే, తెలంగాణ ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి అసెంబ్లీలో తీర్మానం చేయాలి. చట్టాల రక్షణ: కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత: లేబర్ కోడ్‌ల అమలు నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోనే ఉందని, కార్మికుల పక్షాన నిలబడి రాష్ట్ర ప్రభుత్వం వీటిని అడ్డుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో, రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని పెద్ద ఎత్తున సమీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా ఉధృత పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వర్‌రావు, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, ఖాన్, మధు, జగన్, నాగరాజు, మస్తాన్, శేషయ్య, ఏసుబాబు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానిది కార్పొరేట్ సేవే

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు ధ్వజం

### పెనుబల్లిలో నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు నిరసన ప్రదర్శన




**సత్తుపల్లి టౌన్/ ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గ ప్రయోజనాలను బలిపీఠం ఎక్కిస్తోందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సిఐటియు పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన వి.ఎం. బంజర్ రింగ్ సెంటర్‌లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు ఏప్రిల్ 1వ తేదీని "చీకటి రోజు"గా పరిగణించి ఈ నిరసనలు చేపట్టామన్నారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలి. విద్యుత్ ప్రైవేటీకరణ ప్రక్రియను ఆపి, ప్రభుత్వమే విద్యుత్ సంస్థలను నిర్వహించాలి. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధానాలను కేంద్రం విడనాడాలని డిమాండ్ చేశారు. హమాలీ యూనియన్, రిక్షా కార్మికులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, మరియు రైతు సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో నాయకులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, చిట్టి మోదల కృష్ణ, మిట్టపల్లి నాగమణి, తాండ్ర రాజేశ్వరరావు, బాజీ, మిద్దె స్వామి, అన్నపరెడ్డి లక్ష్మయ్య, నాగయ్య, రాములు, చెన్నారావు, భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులు బుద్దయ్య (శ్రీనివాస్), దొంతు మాధవరావు, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అవకాశవాద రాజకీయాలు మానుకో

- అభివృద్ధి చెందిన కేరళలో కల్లబొల్లి కబుర్లు కాదు
- దమ్ముంటే సొంత రాష్ట్రం తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా అభివృద్ధి చేసి చూపించు
- రేవంత్ రెడ్డికి పోతినేని సవాల్
- మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడేది వామపక్షాలు మాత్రమే
- డబ్బు సంచులతో వెళ్లి కేరళ రాజకీయాలను కలుషితం చేసిన రేవంత్ రెడ్డి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 1(మనం న్యూస్ )**
కేరళ ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మోడీ పినరయ్ విజయన్ ఇద్దరు ఒకటేనని మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తీవ్రంగా ఖండించారు.స్థానిక మంచికంటి భవన్ లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ ఒప్పందం చేసుకొని వామపక్షాలను కొన్ని స్థానాల్లో ఓడించారని,ఇది స్వయాన ఆ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడే బహిరంగంగా ప్రకటించాడని ఆ ప్రకటన పట్ల రేవంత్ రెడ్డికి సోయి లేదా అని ప్రశ్నించారు.దేశ వ్యాప్తంగా బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా లౌకిక శక్తులను కలుపుకొని పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ తమ అవకాశ వాద అధికార రాజకీయాల కోసం లౌకిక విధానాలకు తిలోదకాలిచ్చి వామపక్షాలను విమర్శించడం వారి అవకాశ వాద రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.దేశంలో మతోన్మాద రాజకీయాలను నికరంగా ఎదుర్కొనేది వామపక్షలేనని అన్నారు. కాంగ్రెస్ అవకాశ వాద రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే కేరళ ప్రజలు విద్యా వంతులు కాబట్టే అనేక రకాల విపత్తుల నుండి ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని రెండవసారి వామపక్ష ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టి చరిత్ర సృష్టించారని, ప్రజలు నమ్మకంతో ఇచ్చిన అధికారం ఉపయోగించుకొని అనేక రకాల సవాళ్లు,నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ వివక్షత మధ్య కేరళలో విజయన్ నాయకత్వంలో వామపక్ష ప్రభుత్వం దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దిందని అన్నారు. ఈ అభివృద్ధిని చూసి కేరళ విద్యావంతులు మరల వామపక్ష ప్రభుత్వానికే పట్టం కడతారని అనేక సర్వేలు చెబుతున్నాయని రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు కేరళ లాంటి చైతన్యవంతమైన గడ్డమీద అవకాశం లేదని పగటివేషగాడి రాజకీయాలు మానుకోవడం రేవంత్ రెడ్డికి మంచిదని ఆయన హితువు పలికారు. తెలంగాణ ప్రజల సొమ్మును కేరళలో వెదజల్లి ఇక్కడ ప్రజలను మోసం చేయడమే కాకుండా ఇప్పటి వరకు డబ్బు ప్రస్తావనే లేని కేరళ రాజకీయాలను కలుషితం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హిందుత్వ వైఖరులను అవలంబిస్తూ, సంఘ్ పరివార్‌తో రాజీ పడుతోందనీ విమర్శించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీయే రైటిస్ట్ సైద్ధాంతికత వైపు మొగ్గ చూపుతోందనీ,పౌరసత్వ సవరణ చట్టం సహా పలు అంశాలపై మైనారిటీల హక్కులను పరిరక్షించేందుకు వామపక్షాలే రాజీలేని పోరాటానికి నాయకత్వం వహిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీల రైటిస్ట్ రాజకీయాలకు బలమైన ప్రత్యామ్నాయాన్ని వామపక్షాలే చూపిస్తున్నాయనీ, కేవలం పాపులారిటీ కోసమే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారనీ ఆరోపించారు.తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కు లేదుగానీ,కేరళ,అస్సాంలలో కూడా ఇవే హామీలు ఇచ్చి గెలుస్తాంనుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ ఏం జ్యోతి ఎంబి నర్సారెడ్డి బ్రహ్మాచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ ఎస్ ఏ నబి దొడ్డ రవి స్వామి పద్మ వీర్ల రమేష్ రాంబాబు అర్జున్ భూక్య రమేష్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో తాగునీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయంలో గాంధీనగర్ కు మంచి నీళ్ల పైపు లైను ఏర్పాటు చేయాలని గాంధీనగర్ వాసులు కోరారు. బుధవారం మేనేజర్ సత్యనారాయణకు స్థానికులతో కలసి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొని శెట్టి వెంకటేశ్వర్లు వినతి పత్రం అందించారు. పాల్వంచ పట్టణం 44వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పొనిశెట్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విసంపల్లి దుర్గాభవాని ఇంటి నుండి బానోత్ నాగమణి ఇంటి వరకు అలాగే చింతల చెరువు భాగ్యలక్ష్మి ఇంటి నుండి నూనావత్ శారద ఖాళీ స్థలం వరకు గల రెండు బజార్లలో అనేక సంవత్సరాలుగా తాగునీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై స్థానిక అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ.. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రాంత ప్రజలందరూ రోజువారీ కూలి పనులు చేసుకొని జీవించే సాధారణ కుటుంబాలకు చెందినవారని, తాగునీటిని కొనుగోలు చేసి వినియోగించుకునే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి కొరత మరింత తీవ్రంగా మారుతోందని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, గాంధీనగర్ ప్రాంతంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. అప్పటివరకు తాత్కాలికంగా ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలాజీ, కొత్తపల్లి విజయ్, జర్పుల బాలు, చింతల చెరువు శ్రీకాంత్, బానోత్ నాగేశ్వరావు, భూక్యా వెంకటేష్, భూక్యా మహేష్, జర్పుల కార్తీక్ లు పాల్గొన్నారు

# పాల్వంచలో రాష్ట్ర మంత్రి అడ్లూరి జన్మదిన వేడుకలు

**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):**
ఇందిరా మహిళ శక్తి ప్రాంగణంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు వానపాకుల రాంబాబు సారద్యంలో కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. వానపాకుల మాట్లాడుతూ.. భవిష్యత్తులో మంత్రి లక్ష్మణ్ మరింతగా రాణించి, ప్రజా సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివాటి మల్లేష్, ఉపాధ్యక్షులు గంగాధరి సురేందర్, బోగిని సందీప్ లు పాల్గొన్నారు.



# మనం కొత్తగూడెం



కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి


## కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా భాధ్యతలు చేపట్టిన షేక్ షాజహాన్ పర్వీన్..




**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2026 - 27 ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ - 1 గా పోటి చేసి ఘన విజయం సాధించిన సీనియర్ మహిళ న్యాయవాది షేక్ షాజహాన్ పర్వీన్ నేడు భాధ్యతలు స్వీకరించారు. గత 16 సంవత్సరాలుగా న్యాయవాదా వృత్తి లో ఉన్న షాజహాన్ పర్వీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మొట్టమొదటి ఉపాధ్యక్షురాలు గా గెలిచి చరిత్ర సృష్టించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు చేతులు మీదిగా నియమకం పత్రం అందుకున్న పర్వీన్ తనపై నమ్మకం తో తనకు ఓటువేసి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభ్యున్నతి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని షాజహాన్ పర్వీన్ తెలిపారు.

## సూపర్ బజార్ కూడలిలో హైమాస్ లైటింగ్ సమస్యపై మున్సిపాలిటీ నిర్లక్ష్యం

- సమస్యపై స్పందించని కార్పొరేషన్ అధికారులు



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 1(మనం న్యూస్) :** కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ పరిధిలో సెంట్రల్ లైటింగ్ పనిచేయకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా సూపర్ బజార్ వంటి ప్రజలు నిత్యం రద్దీగా తిరిగే ప్రాంతాల్లో హైమాస్ లైట్లు వెలగకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది.ఇప్పటికే ఈ సమస్యపై పలుమార్లు స్థానికులు మరియు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, ఎలాంటి స్పందన లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ప్రమాదాలు జరుగుతున్నాయని ముందుగానే హెచ్చరించినా పట్టించుకోకపోవడం మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.మున్సిపాలిటీలో ఎలక్ట్రికల్ సిబ్బంది ఉన్నారా లేదా అనే సందేహాలు కూడా ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారుల నిర్లక్ష్య ధోరణి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది.సూపర్ బజార్ కేంద్రంలో ఉన్న హైమాస్ లైట్ వెలుగుతుందా లేదా అనేది పరిశీలించాల్సిన పరిస్థితి నెలకొంది. చీకటిలో ప్రయాణిస్తున్న ప్రజలు ప్రమాదాలకు గురవుతుండగా, వెంటనే చర్యలు తీసుకుని లైటింగ్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డిమాండ్:సెంట్రల్ లైటింగ్ సమస్యను తక్షణమే పరిష్కరించి, రాత్రి సమయంలో భద్రత కల్పించాల్సిందిగా మున్సిపల్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

## జీవి మాల్ ఎదురుగా ఉన్న ప్రమాదకర మూలమలుపు తక్షణమే మూసివేయాలి

**– బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ కురుమల శంకర్ డిమాండ్**

**చుంచుపల్లి,ఏప్రిల్ 1(మనం న్యూస్) :** చుంచుపల్లి ప్రాంతంలో ప్రమాదాలకు కారణమవుతున్న ప్రమాదకరమైన మూలమలుపును తక్షణమే మూసివేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి జీవి మాల్ వరకు ఉన్న రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటం ఆందోళన కలిగిస్తోంది. వారానికి కనీసం ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండటం ఈ మార్గం ఎంత ప్రమాదకరంగా మారిందో సూచిస్తోంది.ప్రత్యేకంగా జీవి మాల్ మరియు షీ టీం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డివైడర్ క్రాసింగ్ ప్రధాన ప్రమాద కేంద్రంగా మారింది. ఈ మూలమలుపు వద్ద వాహనాలు అకస్మాత్తుగా మలుపు తిరగడం, ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో, ఆ ప్రమాదకరమైన డివైడర్ క్రాసింగ్‌ను పూర్తిగా మూసివేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఈ చర్య ద్వారా అనేకమంది అమాయక ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని వారు పేర్కొన్నారు.కాబట్టి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరమైన మూలమలుపును మూసివేసి, తగిన భద్రతా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను రక్షించా లని స్థానికులు విన్నవిస్తున్నారు. తక్షణమే ప్రజలకు ఇబ్బంది కలిగించే రెండు డివైడర్ల దగ్గర ప్రమాద సూచికలైన ఏర్పాటు చేయాలని తక్షణమే అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలని బి.ఎస్.పి ఇలా ఇంచార్జ్ కురీమల శంకర్ తెలిపారు









## దేగలమడుగు పాఠశాలకు ఉపశమనం

**– కార్పొరేటర్ దంపతుల సొంత ఖర్చులతో గ్రావెల్ వేసి సమస్య పరిష్కారం**

**సుజాతనగర్, ఏప్రిల్ 01 (మనం న్యూస్):** కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్‌లోని దేగలమడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యకు చివరకు పరిష్కారం లభించింది. పాఠశాల భవనం రోడ్డు కంటే దిగువన ఉండటంతో ప్రతి వర్షాకాలంలో ప్రాంగణం మోకాళ్ల లోతు నీటితో నిండిపడి బురదమయంగా మారి, విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడం కష్టంగా మారేది. ఈ సమస్యపై పలుమార్లు ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సమయంలో స్థానికుల విజ్ఞప్తిని గమనించిన 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి -- సాయి కుమార్ దంపతులు పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, వారు తమ సొంత ఖర్చులతో సుమారు రూ.15,000 విలువైన గ్రావెల్‌ను పాఠశాల ప్రాంగణంలో వేయించి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకు సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఉపాధ్యాయులు కార్పొరేటర్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవాభావాన్ని ప్రశంసించారు. స్థానిక సమస్యలపై స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవడం ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## ‘మీ సేవ’ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం

**– ఛార్జీల పెంపు అమలు...**

**లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 01 (మనంన్యూస్):** జిల్లాలో సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యంలో ‘మీ సేవ’ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 8 గంటల వరకు సర్వర్ నిర్వహణ పనులు కొనసాగనున్నట్లు వెల్లడించారు. సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్‌గ్రేడ్, సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కాలంలో సంబంధిత విభాగాలకు చెందిన అన్ని ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా నిలిపివేయబడతాయని తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. భవిష్యత్తులో వేగవంతమైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ చర్యలు ఉపయుక్తమవుతాయని పేర్కొన్నారు. ఇక ‘మీ సేవ’ కేంద్రాల ద్వారా అందించే వివిధ ధ్రువపత్రాలు మరియు ఇతర సేవలకు సంబంధించిన సేవా ఛార్జీలను ప్రభుత్వం సవరించినట్లు తెలిపారు. సవరించిన ఛార్జీలు ఇవాళ్టి నుంచే అమల్లోకి వచ్చాయి. ఇప్పటివరకు రూ.35గా ఉన్న కనీస సేవా ఛార్జీని రూ.62కు పెంచినట్లు తెలిపారు. ‘ఏ’ కేటగిరీ సేవలకు రూ.62 చొప్పున, ‘బీ’ కేటగిరీ సేవలకు రూ.80 చొప్పున ఛార్జీలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అదనంగా కరెంటు బిల్లులు, ఈ-పాస్ సేవలు, బయోమెట్రిక్ సేవలు, డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన సేవలకు కూడా సవరించిన ఛార్జీలు వర్తిస్తాయని వెల్లడించారు. ప్రజలు ఈ మార్పులను గమనించి సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

- **అయ్యప్ప స్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**
- **శబరిమల యాత్ర క్రమశిక్షణకు, సమానత్వానికి నిదర్శన**
- **మత సామరస్యంతోనే రాష్ట్రం సుభిక్షం**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్**



**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, భక్తి మార్గం మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని సిపిఐ నేతలు పేర్కొన్నారు. పట్టణ పరిధి అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం నగర పాలక సంస్థ మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదన్నారు. అవి క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను నేర్పే కేంద్రాలని అభివర్ణించారు. సమాజ హితం కోసం నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని, అదే నిజమైన భక్తి అని ఉద్ఘాటించారు. అయ్యప్ప స్వామి కృపతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సాబీర్ పాషా, మూడ్ గణేష్ లను ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సన్మానించింది. తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గొర్లె నరేష్, ప్రసాద్, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రణాళిక

### రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం

### రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 01(మనం న్యూస్):** రబీ (యాసంగి) సీజన్ 2025-26 నందు ఖమ్మం జిల్లాలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ 2025-26 లో ఖమ్మం జిల్లా పరిధిలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉంటుందని, రైస్ మిల్లర్లు కనీసం లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దింపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి గన్ని సంచుల సేకరణ సమయంలో చెక్ చేసి నాణ్యత అంశం సర్టిఫై చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. మిల్ పాయింట్ వద్దే గన్ని సంచుల నాణ్యత పరిశీలన ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం రవాణా సంబంధించి పెండింగ్ బకాయిల బిల్లు సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ తుల్జా భవాని ఆలయంలో వార్షికోత్సవాలు

- **వ్యవస్థాపక అధ్యక్షులు రాములు**
- **4 నుండి 6 వరకు ఉత్సవాలు**



**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** కె ఎస్ పి రోడ్ శ్రీ జగదాంబ తుల్జా భవాని ఆలయంలో 17వ వార్షికోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు నాయక్ మహారాజ్ పేర్కొన్నారు. ఈనెల 4న ( శనివారం) ఉదయం 9 గంటలకు అమ్మవారికి పంచామృతాలు, కుంకుమార్చన, పుష్పార్చన, పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంతో ప్రారంభమవుతుందన్నారు. 5న గాయత్రి హోమం, 6న పూర్ణ కుంభాభిషేకం, అన్న ప్రసాద వితరణతో ఉత్సవాలు ముగుస్తాయని రాములు నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పలువురికి ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు.

# మెనూ ఖచ్చితంగా పాటించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి
- వికలాంగుల పాఠశాల ఆకస్మికంగా తనిఖీ
- విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన
- అభివృద్ధి అంశాలపై చర్చ





**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** పట్టణ పరిధి వికలాంగుల కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదేవిధంగా విద్యార్థులకు నిత్యం మెను ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలకు కావలసిన సదుపాయాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీతనంగా గ్రామసభలు

- ప్రత్యేక అధికారి శ్రీనివాస్
- నేటి నుండి ప్రారంభం



**పాల్వంచ, ఏపిల్ర్ 1(మనం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ 2న అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించడం జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వ పథకాలపై చర్చించడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ అభివృద్ధి అవసరాలను గుర్తించడం, గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలపై చర్చించడం, అలాగే పథకాల అమలులో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని మండల ప్రత్యేక అధికారి జి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బోగ్గ నారాయణ తెలిపారు. ఈ గ్రామసభలకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘ ( ఎస్ హెచ్ జి ) సభ్యులు, పథకాల లబ్ధిదారులు హాజరుకావాలని పేర్కొన్నారు. ముందస్తుగా సమాచారం ఇచ్చి గ్రామసభలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చెన్నకేశవరావు, ఉపాధి ఏపీవో పోరాడ్ల రంగ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కామంతో కళ్లు మూసుకుపోయి..

- కట్టుకున్నవాడినే కడతేర్చి!
- పాల్వంచలో ఘోరం
- ప్రియుడి మోజులో భర్త హత్య?

**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** అన్యోన్యంగా ఉండాల్సిన ఆ సంసారంలో చిచ్చు రేగింది. పచ్చని సంసారంలో పరాయి వ్యక్తి ప్రవేశం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కట్టుకున్న భర్తను కాదని, కన్న బిడ్డల భవిష్యత్తును మరచిన కామాంధురాలు ప్రియుడితో కలిసి భర్తను చిత్రహింసలు పెట్టి చంపిన వైనం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధి మొండి కట్టకు చెందిన గడికోట ప్రసాద్ (28), కృష్ణవేణి భార్య భర్తలు. బ్రతుకుతెరువుకు హైదరాబాద్‌కు వెళ్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దంపతుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కృష్ణవేణి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. తన సుఖానికి అడ్డు వస్తున్నాడనే కక్షతో, ప్రియుడితో కలిసి ప్రసాద్‌పై విచక్షణారహితంగా దాడి చేసింది. పిడిగుద్దులతో గుద్ది, శ్వాస ఆగిపోయేలా హింసించారని మృతుడి బంధువులు ఆరోపించారు.

**- అనాథలైన చిన్నారులు**

ఈ దారుణ ఘటనతో ఇద్దరు చిన్న పిల్లలు అనాథలయ్యారు. తండ్రి ప్రాణాలు కోల్పోగా.. తల్లి కటకటాల పాలయ్యే పరిస్థితి రావడంతో ఆ పసికందుల రోదనలు మిన్నంటాయి.

**- కన్నతల్లి కడుపుకోత.. పోలీసులకు ఫిర్యాదు!**



మృతుడు ప్రసాద్(ఫైల్ )

తన కొడుకు మరణం వెనుక కోడలు కృష్ణవేణి ఆమె ప్రియుడి హస్తం ఉందని మృతుడి తల్లి ఐలమ్మ పోలీసులను ఆశ్రయించింది. తన కొడుకును అన్యాయంగా చంపేశారని బాధితు కుటుంబం వాపోయింది. నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పాల్వంచ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**ముఖ్య అంశాలు:**

మృతుడు: గడికోట ప్రసాద్ (28 ఏళ్లు).

నిందితురాలు: భార్య కృష్ణవేణి మరియు ఆమె ప్రియుడు.

పిల్లలు: ఇద్దరు చిన్న పిల్లలు (ప్రస్తుతం అనాథలు).

ఐలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. నమ్మిన భర్తను నడిరోడ్డుపై కాకుండా, నలుగురు చూస్తుండగానే నమ్మకద్రోహంతో చంపడం పాల్వంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కామం మనిషిని ఎంతకైనా తెగిస్తుందనడానికి అనడానికి ఈ ఘటనే నిదర్శనం.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం



**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన ముదల్కర్ కిరణ్ ను కొత్తగూడెం నగరపాలక సంస్థ పాల్వంచ 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, అశోక్ దంపతులు బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఆనంద్, సర్దార్, సురేష్ శివరామకృష్ణ, రఘుపతి రాజు ఏసోబు, రమేష్, ప్రసాద్, మధుకర్, అనురూపు, చెరుకు డిల్లు తదితరులు పాల్గొన్నారు.

## 4న రామవరంలో జిల్లా సీనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

**- అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ**

**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 4న రామవరం సాదన మైదానంలో జిల్లా సీనియర్ అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహీధర్ తెలిపారు. ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 11న హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగబోవు తెలంగాణ రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ ఎంపిక 20 సంవత్సరాల లోపు బాల బాలికలు, స్త్రీ, పురుషులకు,100,400, 800,1500,5000 మీటర్ల పరుగు పందెం పోటీలు, లాంగ్ జంప్, త్రిపుల్ జంప్, హై జంప్, షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్, త్రో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా లోని క్రీడాకారులు 4న ఉదయం 8 గంటలకు రామవరం సాధన గ్రౌండ్ లో అథ్లెటిక్స్ కోచ్ రియాజ్ పాషా 8519842299 కు రిపోర్ట్ చేయాలన్నారు. వివరాలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్ 9948601361 ను సంప్రదించాలని తెలిపారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో విశిష్ట పూజలు

**- పాల్గొన్న కొత్వాల దంపతులు**



**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం వాజివాహన ధ్వజస్తంభ కుంభాబిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్థంభానికి, బలిపీఠాలకు ఇత్తడి కవచాలు అమర్చారు. దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారులు బృందావనం నర్సింహమూర్తి, నగేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో మంగళవారం, బుధవారాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలలో దేవస్థానం కమిటీ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కమీషనర్ కొడారు సుజాత, దేవాలయం కమిటీ నిర్వాహకులు కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, కాల్వ భాస్కర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వేంకటేశ్వరస్వామి శ్రీనివాసాగిరి (గుట్ట) కమిటి అధ్యక్షులు కొత్తా వెంకటేశ్వరరావు, చావా కిషోర్, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ నిర్వాహకులు కేశబోయిన కోటేశ్వరరావు, మారుతి నాగేశ్వరరావు, బేతంశెట్టి వెంకట్, డి రాము, రామాచారి, ఎన్ పి చారి, బాబూ చారి, మహేష్ కుమార్, మల్లాల నాగేందర్, భక్తులు పాల్గొన్నారు.

మనం




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## పేద వాడి ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం



**దమ్మపేట, ఏప్రిల్ 01: (మనం న్యూస్):** దమ్మపేట మండలం, అంకంపాలెం, లో పొట్ట రాముడు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన రీతిలో పూర్తి నిర్మాణం చేపట్టి సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అంకంపాలెం, సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, తెలియజేశారు. దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో నాణ్యమైన రీతిలో లబ్ధిదారులకు బిల్లులు అందిస్తూ పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు,మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరు పేదలైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏడో వార్డు సభ్యురాలు కాకా సీత , పంచాయతీ సెక్రటరీ పృథ్వి , తాపీ మేస్త్రీ కాక శ్రీను , ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడే దమ్మపేట గ్రామసభ



**దమ్మపేట, ఏప్రిల్ 01(మనం న్యూస్) :** : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2వ తేదీ గ్రామసభలు నిర్వహించనున్న సందర్భంగా దమ్మపేట గ్రామ పంచాయతీ గ్రామ సభను మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలంలో సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలిపారు. ఈ గ్రామసభలో సంబంధిత అధికారులు పాల్గొంటారని, గ్రామస్తులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం



**దమ్మపేట, ఏప్రిల్ 01 (మనం న్యూస్)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నేడు అనగా 02-04-2026 న నిర్వ హించనున్న గ్రామసభలపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామసభల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్, మహాలక్ష్మి పథకం, చేయూత పెన్షన్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు బీమా, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, సన్న రకం వరికి బోనస్, గృహ జ్యోతి వంటి పథకాల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు.అలాగే గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామసభలను విజయవంతం చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ బి. రవీంద్ర రెడ్డి, తహసీల్దార్ రామ్ నరేష్ , ఏఓ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రవి, వీజూా పి. జగపతయ్య , పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సర్పంచులు మరియు గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

### – కలెక్టర్ అంకిత్ ఆగ్రహం



**దమ్మపేట, ఏప్రిల్ 01(మనం న్యూస్ ) :** దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. మీ సేవ ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా? అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ రైతుకు 'ధర'హాసం

### – రికార్డు స్థాయికి గెలల ధర



**దమ్మపేట, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగుదారుల ఇంట కాసుల పంట పండుతోంది. మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ ముడి పామాయిల్ ధరలను బేరీజు వేస్తూ తెలంగాణ ఆయిల్ ఫెడ్ తీసుకున్న తాజా నిర్ణయంతో గెలల ధర మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరి నెలలో టన్ను ధర రూ. 21,546 ఉండగా, మార్చి నెలలో ఏకంగా రూ. 1,459 పెంచుతూ రూ. 23,005గా ఆయిల్ ఫెడ్ ఖరారు చేసింది. సంస్థ చరిత్రలో టన్ను ధర 23 వేల మార్కును దాటడం ఇదే తొలిసారి కావడంతో సాగుదారుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఆయిల్ ఫెడ్ ఈ మేర నిర్ణయం తీసుకుంది. రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ ఫెడ్ ద్వారా మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం సాగుదారులపై పడకుండా సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును భారీగా విస్తరించి, రైతులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలపాలన్న మంత్రి సంకల్పం ఈ ధరల పెరుగుదలతో మరోసారి స్పష్టమైంది.

ఆయిల్ ఫెడ్ ప్రకటించిన ఈ భారీ ఊరటపై రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా పాత ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో సాగుదారులు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చొరవ చూపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పలుచోట్ల రైతులు మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. తాము కోరకముందే రికార్డు స్థాయిలో ధర పెరిగేలా కృషి చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన మంత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు భావోద్వేగంతో చెబుతున్నారు. ఈ ధరల పెంపుతో రానున్న రోజుల్లో మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**రేపల్లెవాడ, కొమరారం, ఇల్లందు మార్కెట్ యార్డ్ లో ప్రారంభం - క్వింటాకు 2400/- చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఇల్లందు, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు ఇందులో భాగంగా ఇల్లందు రేపల్లెవాడ కొమరారం లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు,ఈ ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తీసుకున్న నిర్ణయం అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు 2400 చెల్లిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని హర్ష వ్యక్తం చేశారు. తెలంగాణ రైతంగానికి ఆర్థికంగా తోడ్పాటు ను ఇచ్చే దిశగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఈ రైతుల కోరిక నెరవేరడానికి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు, ఎంతో సహాయ సహకారాలు అందించారాని పేర్కొన్నారు.రైతు నెలల కొద్ది కష్టపడి పండించిన పంటను దళారుల వల్ల ఆర్థికంగా నష్టపోవద్దనే ఉద్దేశంతో ఈ గొప్ప నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.రైతులకు కావాల్సిన పనిముట్లను కూడా ఈసారి మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని




పేర్కొన్నారు.రైతులకు పంటలకు సంబంధించినటువంటి ఎటువంటి సమస్యలు ఉన్న అధికారుల సలహాలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు నాయక్, సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**- ఇల్లందులో బ్లాక్ డే విజయవంతం**

**ఇల్లందు, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :**
ఇల్లందు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని ఏప్రిల్ 1న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన బ్లాక్ డే ఇల్లందులో విజయవంతమైందని పేర్కొన్నారు. సింగరేణి, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, హమాలి,టైల్స్,వివిధ రంగాల కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కొత్త బస్టాండ్ సెంటర్లో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేశారు. ఐ ఎఫ్ టి యు,సహాయకార్యదర్శి ఎం.డి.రాసుద్దిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ,ఐ ఎఫ్ టి యు, అధ్యక్షులు కొక్కు సిఐటియు, సహాయకార్యదర్శి ఎస్.ఏ.నబి, ,ఏఐటీయూసీ, జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, టి యు సి ఐ, ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు, రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామ్ సింగ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాల ప్రయోజనాల కొరకు 29చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించిందని విమర్శించారు.లేబర్ కోడ్స్ అమలు చేయడం వలన కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైనకనీసవేతనం,సమానపనికి సమానవేతనం,8గంటల పని హక్కు,సమ్మె హక్కు,యూనియన్ల ఏర్పాటు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.కార్మికులకు రక్షణ,లేబర్ అధికారుల పర్యవేక్షణ



ఉండదని అన్నారు.కావున కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని,పాత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో డిటి కిషోర్, కి ఏఎల్ఓ కార్యాలయంలో ప్రతినిధి బృందం వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు, తోడేటి నాగేశ్వరరావు,కొప్పుల శ్రీనివాస్,తొగరసామెల్,డి.మోహన్ సిఐటియు, నాయకులు తాళ్లూరి కృష్ణ,ఆలేటి కిరణ్,మహీముద్, ఏఐటీయూసీ నాయకులు జంగాపల్లి మోజెస్,ఈర్ల రవి, సుమన్,రవిశంకర్,బి. ,టి యు సి ఐ, నాయకులు ఎస్కే.యాకుబ్ షావలి,నాయిని రాజు,పాయం వెంకన్న,శ్రీరామోజు శేషయ్య,కె.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి యువకుడు మృతి

**- విద్యుత్ అధికారుల సమన్వయ లోపం కారణంగా యువకుడు మృతి**

**ఇల్లందు, ఏప్రిల్ 01 (మనం న్యూస్):** ఇల్లందు ఇందిరానగర్ ఏరియాలో విద్యుత్ మరమత్తులో భాగంగా బుధవారం నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి విద్యుత్ స్తంభాల కొత్త లైన్ల నిర్మాణంలో నిర్లక్ష్య కారణంగా విద్యుత్ ఘాతకానికి ఉదయ్ కుమార్ (30) మద్రిగూడెం నివాసి మృతి చెందాడు. విద్యుత్ ఘాతకానికి కారణం అధికారుల నిర్లక్ష్యం కారణమని ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుస్తుంది. వివరాలకు వెళ్తే స్థానికంగా ఉన్నటువంటి విద్యుత్ అధికారులు, ప్రవేట్ వ్యక్తులను గ్రామాల నుంచి తీసుకువచ్చి నూతన లైన్ ల నిర్మాణం జరిపించడం జరుగుతుంది. నిర్మాణం పూర్తి అవడంతో విద్యుత్ సరఫరా అందించటం కోసం చివరి పరిశీలన లో భాగంగా కుంజ ఉదయ్ కుమార్, మద్రిగూడెం గ్రామ నివాసి, ఎలక్ట్రికల్ ప్రైవేట్ కాంట్రాక్టర్ రాము వద్ద కాంట్రాక్టు వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నడు, ఇల్లందు ఫోర్ మెన్ , ఏఈ, సంబంధించిన అధికారులు పైకి ఎక్కేయటంతో విద్యుత్ సరఫరా నడుస్తున్న



తరుణంలో అధికారుల సమన్వయ లోపంతో అది తెలుసుకోకుండా పైకెక్కినటువంటి వ్యక్తి విద్యుత్ ఘాతకానికి మృతి చెందడం జరిగింది. మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు బంధుమిత్రులు విషయం తెలిసిన పోలీసులు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు దర్యాప్తులో తెలవలు ఉన్నాయని తెలిపారు.

మనం



# ఇల్లందు

**ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి**

# నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుక

**- విశిష్ట అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలో బుధవారం తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న,సీఎం, రేవంత్ రెడ్డి, ప్రభుత్వము అమలు చేస్తున్న 6 గ్యారంటీలలో భాగమైన, ఇందిరమ్మ గృహాల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మహత్తర కార్యక్రమమని మరోసారి నిరూపితమైంది.ఇల్లందు మున్సిపాలిటీ 1వ వార్డు, సత్యనారాయణపురంలో బుధవారం నిరుడు అనిత / సైదులు దంపతులకు మంజూరై, పూర్తయిన ఇందిరమ్మ గృహానికి జరిగిన



గృహప్రవేశ వేడుకలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇల్లందు అభివృద్ధి శిల్పి, ప్రజల మనసులు గెలుచుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్, దొడ్డ కిరణ్ మిత్ర, డానియల్, రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులను గృహప్రవేశం చేయించడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యేకోరం కనకయ్య, మాట్లాడుతూ “పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు మా పోరాటం ఆగదు. ఈ ఇళ్లను అందరూ సద్వినియోగం చేసుకొని, సంతోషంగా జీవించాలి” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, మండల అధ్యక్షులు పులి సైదులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బానోతు రాంబాబు, నాయకులు మడుగు సాంబ మూర్తి, బోల్ల సూర్యం, గందే సదానందం, వెంకన్న,మేకల శ్యామ్, నాగరాజు, కమల్, నాని, పోటు వెంకన్న, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సింగరేణి ఎస్ ఓ టు జిఎం కలిసిన 21 అఖిలపక్ష కమిటీ, సర్పంచులు

**ఇల్లందు, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** ఇల్లందు 21 ఫీట్ విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ సర్పంచులు అఖిలపక్ష నాయకులు బుధవారం సింగరేణి జిఎం ను కలిశారు. సందర్భంగా వారు అధికారితో మాట్లాడుతూ ఓసీ నిర్వాసిత ప్రాంతాన్ని ఖాళీ చేయాలని సింగరేణి అధికారులు ప్రజలకు చెప్పటంతో వెంటనే విజయలక్ష్మి



నగర్, తిలక్ నగర్, సర్పంచులు అఖిలపాక్ష కమిటీ నాయకులు జిఎం, ని కలిసి.ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇలాంటి నిర్ణయం చేయకుండా ఖాళీ చేయమని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సరైన విధానం కాదు అని ఏదైనా ప్రభుత్వ అనుమతితో పూర్తి స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి, అఖిలపక్ష పార్టీ నాయకులుమాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్,మంచాల వెంకటేశ్వర్లు,ఎట్టి హరికృష్ణ, తాండ్ర నాగరాజు, చిన్నారి,వడ్ల శ్రీను,ధనసరి రాజు,తేజవత్ లాలు, ఖాసీం,మొగిలి, ఉపేందర్, పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా వర్క్‌షాప్‌లో అప్రెంటిస్‌లకు పరీక్షలు

**ఇల్లందు, ఏప్రిల్ 0 1 (మనం న్యూస్) :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో ఒక సంవత్సరం అప్రెంటిస్ శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీలకు బుధవారం పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో పాల్గొన్న ట్రైనీలు శ్రద్ధగా, సమగ్రంగా పరీక్షను రాశారు.ఈ పరీక్షను వి.టి.సి



మేనేజర్ పి. మహేశ్వర్ నిర్వహించగా, యాక్టింగ్ ఏరియా వర్క్ షాప్ మేనేజర్ వీరు నాయక్, పర్యవేక్షించారు. అలాగే దేవేందర్ నాయక్‌తో పాటు ఐఎన్టియుసి తరఫున మహబూబ్, ఏఐటీయూసీ తరఫున నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.పరీక్ష అనంతరం ట్రైనీలకు ఇప్పటి వరకు పొందిన శిక్షణను మరింతగా అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో మంచి అవకాశాలను సాధించాలని అధికారులు సూచించారు. ట్రైనీలు అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు మహిళలకు ఉపాధి అవకాశాలు :పీవో



**భద్రాచలం ,ఏప్రిల్ 1 (మనం న్యూస్):** సూక్ష్మ చిన్న తరహా ప రి శ్ర మ లు నడుపుకు ంటున్న గిరిజన మహిళలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసే నిత్యవసర సరుకులు మధ్య దళారుల పాలు కాకుండా భద్రగిరి మార్ట్ లో అందించి, వారి జీవనోపాధికి చేయూత అందించడానికి భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్ కు తెలిపారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని ఆర్గానిక్, గిరిజన మహిళలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు వారు తయారు చేసి భద్రగిరి మార్టులో ఏర్పాటుచేసిన నిత్యవసర సరుకులను పరిశీలించడానికి వచ్చిన సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భవాని శంకర్కు భద్రగిరి మార్ట్ లోని న్యూట్రిషన్, ఆర్గానిక్ సంబంధించిన ఇతర నిత్యావసర సరుకులను, గిరిజన మహిళలు తయారు చేసిన విధానము ఆర్గానిక్ సంబంధించిన ఆహార పదార్థాలు వివరాలు విపులంగా తెలియజేసిన అనంతరం పిఓ మాట్లాడుతూ సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకున్న మహిళలకు మార్కెట్ సౌకర్యం సరిగా లేకపోవడంతో వారు తయారు చేసిన ఆహార పదార్థాలు ఇతర నిత్యవసర సరుకులు అమ్ముకొని జీవనోపాధి పొందడం సమస్యగా ఉందని కొందరు మహిళలు తన దృష్టికి తీసుకురాగా, వారు తయారు చేసిన పలు రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలు, ఆర్గానిక్ ద్వారా పండించిన బియ్యం పప్పు దినుసులు ఇతర తృణధాన్యాలు సమృద్ధిగా లభిస్తున్నట్టు తెలుసుకొని వారికి సరియైన మార్కెట్ సౌకర్యం కల్పించాలనె దృక్పథంతో ఐ టి డి ఏ యూనిట్ అధికారుల సహకారమ ంతో భద్రగిరి మార్టును ప్రారంభించామని, ప్రజల నుండి కూడా మంచి స్పందన వచ్చిందని ఆయన అన్నారు.అనంతరం సేర్ఫ్ సీనియర్ మేనేజర్ భద్రగిరి మార్ట్ లోని నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో పరిశీలించి,వాటి తయారీ విధానము గురించి అడిగి తెలుసు కున్న అనంతరం గిరిజన మహిళలు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు మంచి తోడ్పాటు అందించి వారు తయారు చేసిన నిత్యవసర సరుకులు తినుబండారాలు మంచి ప్రాచుర్యం లోకి రావడానికి తప్పకుండా మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని, భద్రగిరి మార్ట్ ప్రారంభించి గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఐటీడీఏ పీవో కు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం భద్రగిరి మార్ట్ లో ప్రజలకు అందుబాటులో ఉంచిన ఇతర ఆర్గానిక్ నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలు అమ్మకాల గురించి మరియు ప్రజల యొక్క స్పందన ఏ విధంగా ఉన్నదని సంబంధిత భద్రగిరి మార్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, నిత్యవసర సరుకులు ప్రజలు కొనుగోలు చేసిన వెంటనే వాటికి సంబంధించిన బిల్లులు అందజేయాలని ర్యాకులలో మాత్రం నిత్యవసర సరుకులు అయిపోయిన కొద్దీ వెంటనే భర్తీ చేయాలని అవసరమైతే అడ్వాన్సుగా సంబంధిత గ్రూపులకు ఆర్డర్ ఇచ్చి సకాలంలో అందించేలా చూడాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రతి వస్తువు దొరికేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ, డి ఎం జి సి సి సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి మేనేజర్ జయరాజ్, భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి, డిపిఎం నర్సయ్య, ఏపీఎం వెంకన్న , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పర్ణశాలలో ఘనంగా వసంతోత్సవం



**దుమ్ముగూడెం ఏప్రిల్ 1 (మనంన్యూస్):** బ్రహ్మోత్స వాలలో భాగంగా పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో 8వ రోజు సీతారాముల వ స ం తో త్స వ ం ఘనంగా జరిగింది. స్వామివారికి నవానిక ధ్వజారోహణ తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా 8వ రోజు వసంతోత్సవం, పుణ్యా హవనం నిర్వహించారు. సాయంత్రం సంధ్య వేళ స్వామి వారికి పర్ణశాల వీధులలో తిరువీధి సేవా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు విజయవంతమయ్యేనా?

- ప్రభుత్వ ఆరు గ్యారెంటీ ప్రజలకు అందుతున్నది అంతంత మాత్రమే.
- రైతు బంధు నిధులు ఆలస్యం పై రైతులు గుర్రు
- కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు
- అధిక శాతం ప్రజలలో ఇదే ఆలోచన



**దుమ్ముగూడెం ఏప్రిల్ 1 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో నేటి నుండి దుమ్ముగూడెం మండలంలో 37 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తోంది. ఈ గ్రామసభలలో సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొనేలా కార్యక్రమాన్ని రూపొందించింది. ఇదంతా ఒక భాగమైతే ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను ప్రజలు విజయవంతం చేస్తారా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికలలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వాగ్దానం చేసింది. కానీ ఆ పథకాలు ప్రజలందరికీ చేరలేదనేది అధిక శాతం మండల ప్రజల నుండి వినిపిస్తున్న మాట. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ పథకము కూడా సంపూర్ణంగా అర్హులకు అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించు సమయంలో అనేకమంది ప్రజలకు రేషన్ విద్యుత్ మీటర్లు లేక నాటి దరఖాస్తులలో ఆ పథకాలు పొందడానికి అప్పటి దరఖాస్తుదారులు అనర్హులు ఉన్నారు. తర్వాత కాలంలో రేషన్ కార్డులు పొంది మీటర్లు పొందినప్పటికీ గృహ జ్యోతి పథకం వర్తించినవారు చాలామంది ఉన్నారు. దీంతోపాటు గతంలోనే విద్యుత్ మీటర్లు ఉన్న ఆ ఇంటి యజమానులు మరణించడంతో అనేకమందికి ఈ గృహ జ్యోతి పథకం వర్తించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్లను గత ప్రభుత్వం ఇస్తున్న 2000 రూపాయలను నాలుగు వేలు ఇస్తానని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు కాకపోవడంతో వృద్ధులు వితంతువులు వికలాంగులు కోపంతో ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికలు అనేక అక్రమాలు జరిగే అప్పట్లో పెద్ద దుమారమే లెగిసింది. గ్రామపంచాయతీ గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంపిక చేయడంతో ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పథకమేనని అప్పట్లో ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. అనేక గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారి వద్ద 20 నుంచి 50 వేల వరకు డబ్బులు కూడా వసూలు చేశారనేది అప్పట్లో ప్రతిపక్షాల విమర్శ. విమర్శలు ప్రతి విమర్శలు ఎలా ఉన్నా ఎల్ వన్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులతోపాటు అనర్హులకు కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యాయి అన్నది జగమెరిగిన సత్యమే ఈ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా అనేకమంది ఇండ్లు ఇండ్లు మంజూరీ కానీ అనర్హులు గ్రామపంచాయతీ గ్రామసభలు బహిరంగంగానే విమర్శలు చేసిన సంఘటనలు కూడ చోటుచేసుకున్నాయి. సమయానికి అందని రైతు భరోసా లి రైతు భరోసా విషయంలో ప్రభుత్వంపై మండల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉంది. గత ప్రభుత్వం మొదటి విడత రైతు భరోసా నిధులు జూన్ నెలలో రెండు విడత డిసెంబర్ జనవరి నెలలలో రైతులకు వ్యవసాయ అవసరాలకు అక్కరకు విధంగా రైతుల ఖాతాలో జమ అయ్యేవి ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతు భరోసా అమలు చేయడంలో తీవ్ర విమర్శలు పాలవుతుంది. ప్రభుత్వం పాలన చేపట్టిన కొత్తలో పది ఎకరాల లోపు వారికి మాత్రమే ఇస్తామని , పంటలు వేస్తేనే ఇస్తామని ఇలా రకరకాల నిబంధనలు అమలవుతాయి అన్న ప్రచారం సాగింది. ప్రస్తుతం అలాంటి కొత్త నిబంధనలు ఏవి అమలు చేయకపోయినా సంవత్సరానికి రెండు సీజన్లలో విడుదల అయ్యే రైతు భరోసా నిధులు మాత్రం సమయానికి విడుదల కాకపోవడంతో ప్రతిపక్ష పార్టీలకు చెందిన రైతాంగమే కాకుండా అధికార పార్టీకి చెందిన రైతాంగం కూడా విమర్శించే పరిస్థితి వచ్చింది. ఈ వ్యవసాయ సీజన్లో రెండవ దఫాగా రైతులు ఖండించి రైతు వ్యవసాయ పనులు దాదాపుగా పూర్తికావస్తున్న మార్చి నెల 23వ తారీకు రైతు భరోసా నిధులు విడుదల చేయగా అది కూడా ఒక్క ఎకరానికి మాత్రమే రైతుల ఖాతాలలో 6000 జమ కాగా ఈ మొత్తం రైతు భరోసా ప్రక్రియ పూర్తికావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 45 రోజులు గడువు విధించింది. దీంతో రైతాంగం ఇచ్చేదేదో సమయానికి ఇస్తే రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ఇలా నిర్లక్ష్యం చేయడం సరికాదనేది రైతుల నుండి వస్తున్న ఆరోపణలు. ఇలాంటి పరిస్థితులలో నేడు జరిగే గ్రామసభలలో ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి మద్దతు తెలుపుతారా? లేక అధికారులు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు మాత్రమే నివేదికలు చదివి వినిపించడంతో గ్రామ సభలను మమ అనిపిస్తారా అనేది నేడు జరిగే గ్రామసభలలో స్పష్టం కానుంది. ప్రచారం కోసమే ఈ గ్రామ సభలు : ప్రతిపక్షాలు ఆరోపణ.లి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం ప్రభుత్వ ప్రచారం ప్రభుత్వ ఆర్భాటం కోసమేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలు అయిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. అధికారులు చదివే నివేదికలు వినడానికి తప్ప ఈ గ్రామసభల ద్వారా ప్రజలకు కొత్తగా మేలు జరిగేది ఏమీ లేదని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులనందజేసిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, ఏప్రిల్ 1 (మనం న్యూస్ ):** భద్రాచలం నియోజకవర్గం కు చెందిన లబ్ధిదారులు కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే తెల్లం. వెంకట్రావ్ అందజేశారు. అనారోగ్యం,అత్యవసర వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న సహాయం ఎంతో ఉపయుక్తమని ఎమ్మెల్యే తెలిపారు. అజ్మీరా పరాశి 23,000, గుర్రాల వినోద్ కుమార్ 60,000, జెర్రీ కొండన్న 24,000, సిద్ధి నీలిమ 31,500,కల్లూరి నాగేశ్వరరావు 2,500, పసుపులేటి సరిత 20,000,కావం కనకమ్మ 22,000, సోడి పండితరాజు 60,000 పసుపులేటి రాంబాబు 24,000 రూ,,ల చెక్కులను అందజేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అవసరమైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# సంతలకు లేదు చింత..

- ఛత్తీస్‌ఘడ్ లో జోరుగా వారాంతపు సంతలు
- అంగడి సరుకుగా సెల్ ఫోన్ల విక్రయాలు
- వస్తు మార్పిడితో చింతపండు కొనుగోలు
- సంబరంగా సంతలకు వస్తున్న ఆదివాసీలు
- జోరుగా సాగుతున్న వ్యాపారాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు
- 'మనం' పరిశీలనలో అసక్తికర విషయాలు వెల్లడి










**చర్ల, ఏప్రిల్ 1(మనం న్యూస్) : ఛత్తీస్‌ఘడ్ వాసులు తమకు కావాల్సిన నిత్యావసర సరుకులను గతంలో తెలంగాణలోని చర్ల, దుమ్ముగూడెం మండలం నల్లబెల్లి, బీజపూర్ జిల్లా ఆవుపల్లి వెళ్లి కొనుగోలు చేసేవారు. కాలానికి అనుగుణంగా నేడు పరిస్థితులు మారాయి. దండకారణ్యంలో పరిస్థితులు మెరగవడం, రహదారులు ఏర్పడి రవాణా సౌకర్యాల కల్పనతో నేడు పలు గ్రామాలలో వారాంతపు సంతలు పెరిగాయి. ప్రతి శనివారం బీజపూర్ జిల్లా కొండపల్లి, శుక్రవారం భీమారపుపాడు, సోమవారం పూజారి కాంకేర్, గురువారం మావోయిస్టు అగ్రనేత మడివి హిడ్మా స్వగ్రామం పూవర్తిలో వ్యాపారులు వారాంతపు సంతలు నిర్వహిస్తున్నారు. తమ చెంతకే నిత్యావసర సరుకులు అందుబాటులోకి రావడంతో ఆదివాసీలు సరుకులు దొరకవనే చింతలేకుండా కొనుగోళ్ళు చేస్తున్నారు. ఫలితంగా దండకారణ్యాలోని సంత వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలన్న చందంగా సాగుతోంది.**

శనివారం బీజపూర్ జిల్లా కొండపల్లి సంతను "మనం" సందర్శించిన సందర్భంలో పలు ఆసక్తిగల విషయాలు వెలుగుచూసాయి. వేలాది మంది ఆదివాసీలు తమకు కావాల్సిన నిత్యావసర సరుకులను కొనుగోలు చేసేందుకు బారులుతీరారు. అటవీ ఉత్పత్తులయిన చింతపండు, విప్పపువ్వు ను సంతకు తీసుకువచ్చి వస్తు మార్పిడి రూపంలో అమ్మకాలు సాగించారు. చింతపండు కేజి రూ. 40 లకు, విప్పపువ్వు కేజీ రూ. 30 లకు వ్యాపారులకు విక్రయించారు. వీటికి బదులుగా సంత వ్యాపారులు అడిగిన వారికి నగదు చెల్లించగా మరికొంత మందికి బంగాళ దుంపలు, ఉల్లిపాయలు, కూరగాయలను వస్తు మార్పిడి రూపంలో ఇచ్చారు. అన్నిటికంటే విచిత్రమైన విషయం ఏమిటంటే సంతలో సెల్ ఫోన్ అమ్మకాలే అని చెప్పాలి. ఏడాది క్రితం వరకు సెల్ ఫోన్ అంటే తెలియని ఇక్కడి ఆదివాసీలు సెల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారు. దండకారణ్యంలోని ప్రతి సిఆర్పిఎఫ్ బేస్ క్యాంప్ వద్ద జియో, బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లను ఏర్పాటు చేయడంతో సెల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. సెల్ ఫోన్లను విక్రయించే దుకాణాల వద్ద ఆదివాసీలు గుమికూడి ఫోటోలు దిగుతూ సిమ్ లను యాక్టివేషన్ చేయించుకోవడం విశేషం. దండకారణ్యంలో పెరిగిన సాంకేతికతకు ఈ పరిస్థితులు అద్దంపడుతోంది. మరోవైపు తినుబండారాల వ్యాపారం, వస్త్రవ్యాపారం, కిరాణా, కూరగాయల వ్యాపారాలు జోరుగా సాగుతోంది. గతంలో ఆదివాసీలు చల్లటి నీటిని త్రాగేందుకు ఆనపకాయి బుర్రవాడేవారు. నేడు ఆనపకాయ బుర్రలు కనుమరుగయ్యాయి. ప్రకారం సంతలో మట్టి కుండలు దర్శనమిచ్చాయి. దండకారణ్యంలోని ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పడటంతో ఆదివాసీలు పెద్ద ఎత్తున సంబరంగా సంతలకు తరలివస్తుండటంతో వ్యాపారులు పండగ చేసుకుంటుంన్నారు. గతంలో కిలోమీటర్ల కొలది కాలిబాటన వచ్చే ఆదివాసీలు నేడు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, సైకిల్ల మీద తరలి వస్తున్నారు. ప్రస్తుతం ప్రతి వారం సంతకు 5 నుండి 6 వేల వరకు ఆదివాసీలు వస్తున్నారు. విప్పపువ్వు సేకరణ జరుగుతున్న విషయం తెలిసిందే. విప్పపువ్వు ఆరబెట్టిన అనంతరం వాటిని విక్రయించేందుకు మరో 15 రోజులలో ఆదివాసీలు పెద్ద ఎత్తున సంతకి తరలివస్తారని, ఈ లోగా తునికాకు సేకరణ కూడా ప్రారంభమయి ఆదివాసీలకు చేతి నిండా నగదు ఉండటంతో ఏప్రెల్, మే, జూన్ నెలలలో జరిగి వారాంతపు సంతకు జోరుగా సాగనున్నాయి. ఆ సమయంలో 10 నుండి15 వేల ఆదివాసీలు సంతకు వచ్చే అవకాశం ఉంటుందని వ్యాపారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వచ్చే మూడు నెలలు తమ అమ్మకాలు వేలల్లోనే ఉంటాయని వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ జరిగే సంతకు కేవలం చర్లకు చెందిన చిరువ్యాపారులే అమ్మకాలు సాగించేవారు. ప్రస్తుతం రహదారి సౌకర్యం ఏర్పడటంతో ఛత్తీస్‌ఘడ్ లోని ఆవుపల్లి, బీజపూర్, కుంట తదితర ప్రాంతాల నుండి సైతం వందలాదిగా వ్యాపారులు వచ్చి సంతలో దుకాణాలకు పెడుతున్నారు. మరోవైపు చిరు వ్యాపారులకు నగదు ఇచ్చేందుకు, సరుకులను సరఫరా చేసే హోల్ సేల్, వడ్డీ వ్యాపారులు కూడా సంతలో అందుబాటులో ఉండటం విశేషం. కాలానుగుణంగా ఇక్కడి పరిస్దితులు మెరుగుపడటంతో పాటు ఆదివాసీలకు పనులు దొరికి కొనుగోలు శక్తి పెరగడంతో సంత వ్యాపారం జోరుగాసాగుతోంది.

## జెట్టిగూడెం గోదావరి రేవుపాట వాయిదా



**చర్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** చర్ల మండలం పెద్దిపల్లి గ్రామపంచాయతీ జెట్టిగూడెం - సింగారం గోదావరి రేవుపాట ఆశించిన మద్దతు దర పలకకపోవడంతో వాయిదాపడింది. బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ కణితి కృష్ణ అద్యక్షతన జరిగిన వేలంలో ముగ్గురు పాటదారులు పాల్గొన్నారు. వారు రూ. 7 లక్షల 50 వేల రూపాయల వరకు వేలంపాడి ముందుకు వెల్లేందుకు నిరాశక్తత చూపారు. దీంతో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు రాలేదంటూ మండల పరిషత్ అభివృద్ధి అదికారి కనపర్తి ఈదయ్య వేలంను వాయిదా వేసారు. పాట ఎప్పుడు నిర్వహించేది త్వరలో చెబుతామని పేర్కొన్నారు. కాగా గత ఏడాది రేవుపాటను ఒక పాటదారుడు 14 లక్షల 60 వేలకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపతిరాజు నర్సింహరాజు, పంచాయతీ కార్యదర్శులు సామ్రాజ్యం, ఉదయ్, సిబ్బంది ముస్తఫా గ్రామస్తులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం


## ఇరు జిల్లాల నడుమ రహదారి వివాదం

### - రాళ్లవాగు వద్ద భద్రాద్రి జిల్లా వాసుల ఆందోళన



**చర్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** గత ఏడాది కాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి ములుగు జిల్లా వెంకటాపురం మీదుగా ఇసుక లారీలు వెల్లేందుకు ములుగు జిల్లా వాసులు అనుమతివ్వకుండా అడ్డుకోవడంపై వివాదం రాజుకుంది. బుధవారం చర్ల మండలంలోని అన్ని ఇసుక క్వారీలకు చెందిన సొసైటీ సభ్యులు, గ్రామస్తులు వెంకటాపురం మండలం యాకన్నగూడెం సమీపంలోని రాళ్లవాగు వద్ద ధర్నా నిర్వహించి రహదారిపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం - వెంకటాపురం ప్రదాన రహదారిపై లారీలను అనుమతివ్వకపోవడానికి మీరెవరంటూ ఆందోళనకారులు ప్రశ్నించారు. తామే వేరే దేశంలో లేమని తాము కూడా తెలంగాణ వాసులమేనని ఆందోళనకారులు స్పష్టం చేసారు. రహదారిపై రాకపోకలను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని పేర్కొన్నారు. ములుగు జిల్లా అదికారులు జోక్యం చేసుకొని ఇసుక లారీలను అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇదిలా ఉండగా 2025 లో సంవత్సరంలో చర్ల, వెంకటాపురం మండలాలకు చెందిన రీచ్ ల నుండి వచ్చే ఇసుక లారీల కారణంగా యాకన్నగూడెం సమీపంలోని రాళ్లవాగుపై గల వంతెన ఒక బాగం కుంగిపోయింది. దీంతో ఆ సమయంలో రెండు మండలాల వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. ఇసుక ర్యాంపుల నిర్వాహకులు డైవర్షన్ రోడ్ పోవడంతో తాత్కాలికంగా రాకపోకలుసాగాయి. వర్షాకాలంలో డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రెండు జిల్లాల నడుమ కొద్దిరోజులు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ లోగా ములుగు జిల్లా అదికారులు వంతెనను పూర్తిగా తొలగించకుండా కుంగిన వైపు వంతెనను తొలగించి నూతన వంతెన నిర్మించారు. అనంతరం ఇసుక లారీలను అనుమతివ్వడంతో వంతెనలోని పాత బాగం దెబ్బతింది. దీంతో అప్పటినుండి వంతెనపై ఇసుక లారీలను ములుగు జిల్లా అదికారులు, గ్రామస్థులు అనుమతివ్వడం లేదు. దీంతో చర్ల కు ఇసుక లారీల రాక తగ్గిపోయింది. లారీలు రాకపోవడంతో నిర్వహణ ఖర్చులు భారంగా మారాయని, కనీసం వంతెన పక్కనుండి డైవర్షన్ రోడ్డు వేసి ఇసుక లారీలకు అనుమతి ఇవ్వాలని ఇసుకసొసైటి సభ్యులు, నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. ఆందోళన ప్రాంతానికి చేరుకున్న చర్ల ఎస్ ఐ కేశవ్ ములుగు జిల్లా అదికారులతో చర్చించారు. డైవర్షన్ రహదారిని నిర్మించి ఆ రహదారి మీదుగా లారీలను అమతించేందుకు ములుగు అదికారులు అంగీకరించడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సుబ్బంపేట, గొల్లగూడెం, బిఎస్ రామయ్యనగర్, వీరాపురం, మొగళ్లపల్లి, సి కత్తిగూడెం, కొయ్యూరు తదితర ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలు:పీవో



**భద్రాచలం , ఏప్రిల్ 1 ( మనం న్యూస్):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి బాల, బాలికలకు బ్యాటరీ టెస్టు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కిన్నెరసాని, కచేనపల్లి క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాల,బాలికలకు తొమ్మిది రకాల బ్యాటరీ టెస్ట్ నిర్వహించి కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 40 మంది, కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 40 మందిని ఎంపిక చేసి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరిగిందని అన్నారు.ఈ ఎంపికలు దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, క్రీడల అధికారి గోపాలరావు, ఏ సీఎంఓ రాములు, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, రాంబాబు మరియు 9 మంది పిడి, పి ఈ టి ల సారథ్యంలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించి నిష్ణాతులైన బాలబాలికలను తీసుకోవడం జరిగిందని అన్నారు. కిన్నెరసాని క్రీడా పాఠశాల బాలురు 105 మంది, కచేనపల్లి క్రీడా పాఠశాల బాలికలు 72 మంది ఎంపికలలో పాల్గొనగా అన్ని రకాల టెస్టులు నిర్వహించి 40 మంది చొప్పున రెండు పాఠశాలల్లో కలిపి 80 మందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## ఎన్‌సి గ్లోబల్ మీడియా ప్రజల పక్షాన నిలబడుతుంది

**– ప్రతి పేదవాడికి కొంత స్థలం ఉండాలని నినాదంతో ముందుకు**



**మణుగూరు, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ఎన్ సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎన్ సి గ్లోబల్ న్యూస్ వాళ్ళు మణుగూరు నందు బుధవారం సమావేశంలో ఏర్పాటు చేశారు. సమావేశం లో ఎన్సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, ప్రతి పేదవాడికి కొంత స్థలం ఉండాలి, అనే అటువంటి నినాదంతో ప్రతి పేదవాడికి అందుబాటులో ఉండే అటువంటి, ప్రణాళికతో, సభ్యులుగా ఉన్నటువంటి వాళ్ళందరికీ ల్యాండ్ పత్రాలు సభ్యుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేసి అందజేసారు, ఎన్ సీ గ్లోబల్ న్యూస్ ఆఫీసియల్, యూట్యూబ్ లింకును లాంచ్ చేసి, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ అన్యాయం జరిగినా, ఒక సామాన్యుని హక్కులను ఎక్కడ ఉల్లంఘించిన ఎన్ సి గ్లోబల్ మీడియా ద్వారా, ప్రతి విషయాన్ని అందరికీ చేరుస్తామని, ప్రజల పక్షాన నిలబడతామని తెలియజేశారు. అందులో భాగంగా ఎం సి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ అండ్ డైరెక్టర్ అడప వీర కృష్ణ తేజ ఆదేశాల మేరకు. కంపెనీ ఎండీలు అయినటువంటి , డి.జగన్, ప్రశాంత్, శ్రీనివాస్, లక్ష్మి, వెంకటేశ్వర్లు విచ్చేసి కంపెనీ గురించిన విషయాలన్నీ కూడా అందరితో పంచుకున్నారు, రేపటి రోజున ప్రతి రంగంలో ఎన్సీ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఉంటుంది, అని చెప్పారు, పేదరిక నిర్మూలన, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వంటి ప్రతి ప్రధాన రంగంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని సూచించారు. అందులో భాగంగా. ఎన్ సి. మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదినం



**అశ్వాపురం, ఏప్రిల్ 1( మనం న్యూస్ ):** అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి భక్త బృందం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అయ్యప్ప భక్తులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, ప్రజలు హాజరై స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులందరూ క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వ రరావు ,వేములపల్లి రమేష్,చింతిర్యాల దక్షిణ కాశి శనీశ్వర ఆలయ ధర్మకర్త కాజా శ్రీనివాసరావు, నిరంతరం అయ్యప్ప స్వామి మాల ధరించే గురు స్వాములు చింటూ,ఏడుకొండలు, రమణయ్య,గాజుల రాము, నల్లపాడు సత్తి, తుపాకుల కృష్ణ, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మైత్రి వెంకటరెడ్డినీ సన్మానించిన రెడ్డి సంక్షేమ సమైక్య



**మణుగూరు, ఏప్రిల్ 1(మనం న్యూస్):** మణుగూరు మండల పరిధిలో నీ రెడ్డి సంక్షేమ సమైక్య అశోక్ నగర్ లో కల ఆఫీస్ నందు సాని కొమ్ము వెంకటరెడ్డి (మైత్రి) కి రెడ్డి సంక్షేమ సమైక్య మణుగూరు అధ్యక్షుడు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు (వైస్ ప్రెసిడెంట్) ఎన్నికైన సానికొమ్ము వెంకటరెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్ అసోసియేషన్ లో మరిన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాక్షించారు ఈ కార్యాక్రమం లొ సామ శ్రీనివాస రెడ్డి ,ఉడుముల తిరుపతిరెడ్డి,సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (బి ఎస్ ఎన్ ఎల్), కీసర శ్రీనివాసరెడ్డి,గుర్రం వెంకటరెడ్డి, శీరపు గణేష్ రెడ్డి, సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్), గ్యాస్ కొండారెడ్డి గాయం అవినాష్ రెడ్డి బంకు శ్రీనివాసరెడ్డి, రెడం శివశంకర్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి, దేవి రెడ్డి ఆది రెడ్డి, సారం పెల్లి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్త తన్మయత్వంతో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

**ఉత్సవ మూర్తులకు ప్రత్యేక కలశ పూజలు**
**అభిషేకం, హోమం**
**3వేల మందికి పైగా అన్నప్రసాద వితరణ**
**భక్తి శ్రద్ధలతో మణికంఠుడిని**
**దర్శించుకొని పులకించిన భక్తజనం**



**మణుగూరు, ఏప్రిల్ 1(మనం న్యూస్) :** శరణ్యాయ హరిహరసుతాయ స్వామినే పదద్వంద్వయుగే నిత్యం నమో ధర్మశాస్త్రయే। కలౌ యుగే క్షేమకరాయ విఘ్నహర్తే స్వామి శరణం అయ్యప్పా!” అంటే హరిహరసుతుడైన అయ్యప్ప స్వామికి నేను శరణాగతుడను. అయ్యప్ప స్వామి యొక్క దివ్య పాదయుగాలకు నేను ఎల్లప్పుడూ వందనం చేస్తున్నాను. కలియుగంలో భక్తులకు క్షేమాన్ని అందించే, విఘ్నాలను తొలగించే ధర్మశాస్తునికి నా నమస్కారాలు. “స్వామి శరణం అయ్యప్పా” అని హృదయపూర్వకంగా శరణం కోరుతున్నాను. అని అర్థం. అలాంటి లోక రక్షకుడు శ్రీ మణికంఠ స్వామి చైత్ర మాస ఉత్తరా నక్షత్రం జన్మదిన వేడుకలను మండలంలోని అయ్యప్ప పీఠాల గురుస్వాములు, భక్త జనుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వేదికలో ఉదయం నుంచి అర్చకులు ఉప్పల శ్రీకర్, అద్వైత్ శర్మలు శ్రీ ధర్మశాస్త్రా యైన అయ్యప్పస్వామికి ప్రత్యేక కలశ పూజలు, విగ్రహానికి అష్ట దశ ద్రవ్యాలతో అభిషేకాలు, అష్ట దిక్పాలకులు లోకాన్ని రక్షించే దేవతల మంత్రోచ్చారణతో హోమం జరిపించారు. ముందుగా అర్చకులు గణపతి మంత్రోచ్చరణతో ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి కన్నుల పండువగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వడ్డించిన వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండలంలోని పీఠాల గురుస్వాములు, భక్త జనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదంను 3 వేల మందికి పైగా భక్తులు, పురజనులు స్వీకరించి స్వామి వారి కృపకు ప్రాతులయ్యారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ పాఠశాలలో ఘనంగా సరస్వతిదేవి పూజ



**అశ్వాపురం, ఏప్రిల్ 1( మనం న్యూస్ ):** భారజల కర్మాగార ఉద్యోగులు ఆవాసముండే గౌతమీ నగర్ కాలనీలోని ఆర్ డ బ్ల్యూ ఎస్ ( రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ )కేజీ పాఠశాలలో బుధవారం పాఠశాల పునః ప్రారంభాన్ని పురస్కరించుకొని సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారాజల కర్మాగార విశ్రాంత ఉద్యోగి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి,పాఠశాల ఉపాధ్యాయినీలు షేక్ ముంతాజ్, సి. రజనీదేవి, మహమ్మద్ రజియా, ఆయాలు సంధ్య, ప్రశాంతి, స్వాతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నాం

**– ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మదేవ్**



**మణుగూరు(పినపాక), ఏప్రిల్ 1(మనం న్యూస్):** పినపాక మండలంలోని పొట్లపల్లి, తోగూడెం గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ పైప్లైన్ పనులను ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మ దేవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి నిరంతర తాగునీటి సరఫరా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మిషన్ భగీరథ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చేయడానికి అధికారులు, సర్పంచులు, సెక్రటరీ లు ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రజలు కూడా పనులపై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోట్లపల్లి సర్పంచులు మద్దెల సమ్మయ్య,తొగ్గుడెం సర్పంచ్ పునేమ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు అచ్చ నవీన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన మణుగూరు బార్ అసోసియేషన్ కమిటీ



**మణుగూరు, ఏప్రిల్ 1(మనం న్యూస్):** మణుగూరు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఇటీవల ఏర్పాటు కావడంతో, కమిటీ సభ్యులు జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ భేటీలో న్యాయవాదుల సంక్షేమం, కోర్టు పరిధిలోని సమస్యలు, న్యాయసేవల అభివృద్ధి వంటి అంశాలపై చర్చ జరిగింది. జిల్లా జడ్జి వసంత్ పాటిల్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, న్యాయవాదులు న్యాయ వ్యవస్థ పట్ల నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. బార్ అసోసియేషన్ సభ్యులు కూడా కోర్టు కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, చంద్రకాని గురుకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ నిమ్మనగోటి సావిత్రి జనరల్ సెక్రటరీ కామసాని వీర మధుసూదన్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ నాగార్జునరెడ్డి, ఎస్ వి రమణారెడ్డి, రామ్మోహనరావు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, సర్వేశ్వర రావు, రమేష్, వాసవి, సాయి పాల్గొన్నారు.

# ఐటీసీ యాజమాన్యం దిగొచ్చే వంకూ పోరాటం ఆగదు

**- 7వ రోజుకు చేరిన కాంట్రాక్టు కార్మిక జేఏసీ నిరసన దీక్షలు..**

**- నల్లబ్యాడ్జీలతో వినూత్న నిరసన.. మద్దతు తెలిపిన ఐఎన్టీయూసీ, ఐఎఫ్టీయూ**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 01(మనం న్యూస్):** సారపాక ఐటీసీ పీఎస్పీడీ (Хుజుrrూశాణ) కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సాగుతున్న పోరాటం బుధవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. యాజమాన్యం మొండివైఖరి వీడి కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చే వరకు విశ్రమించేది లేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ స్పష్టం చేసింది. నిరసన దీక్షలో భాగంగా బుధవారం జేఏసీ నాయకులు వినూత్నంగా స్పందించారు. ఏ, బీ మరియు జనరల్ షిఫ్టులకు విధులకు వెళ్తున్న కార్మికులకు నల్లబ్యాడ్జీలు ధరింపజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఏడు రోజులుగా శాంతియుతంగా దీక్షలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోవడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన దీక్షకు ఇఫ్టూ (×ఖీుఖ) రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి మద్దతు ప్రకటించారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ. యాకూబ్ పాషాలు మాట్లాడుతూ.. యాజమాన్యం ఇప్పటికైనా గుర్తింపు సంఘంతో చర్చలు జరిపి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ఏరియా అధ్యక్ష ఉపాధ్యక్షులు వైఎస్.రెడ్డి, బర్ల రామకృష్ణ, ట్రాక్టర్ డ్రైవర్ల నాయకులు మల్లేష్, రాము, రవి, జేఏసీ సభ్యులు కుమ్మరికుంట్ల రాంబాబు, రెంటాల కృష్ణ, ఆకిని చంద్రరావు, సర్వేశ్వరరావు, కాలువ మోహన్ మరియు పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# మోరంపల్లి బంజర్ సంత వేలం రూ. 35.61 లక్షలు.

**- గత ఏడాది కంటే రూ. 2.11 లక్షల అదనపు ఆదాయం...**

**- పోటీపడి పాట దక్కించుకున్న భూక్యా రంజిత్ నాయక్...**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 1(మనం న్యూస్):** మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీ వారాంతపు మరియు పశువుల సంత బహిరంగ వేలం పాట బుధవారం రికార్డు ధరతో ముగిసింది. గత కొన్ని రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ వేలం ప్రక్రియలో పాటదారుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో పంచాయతీకి భారీ ఆదాయం సమకూరింది. ఎంపీడీవో కుడుముల జమలారెడ్డి పర్యవేక్షణలో, సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉపసర్పంచ్ పొక్కుల రవి సమక్షంలో ఈ వేలం నిర్వహించారు. భద్రాచలానికి చెందిన చేతన మీ-సేవా నిర్వాహకుడు, పాటదారుడు భూక్యా రంజిత్ నాయక్ ఏకంగా రూ. 35.61 లక్షలకు ఈ ఏడాది సంత నిర్వహణ హక్కులను కైవసం చేసుకున్నారు. గత ఏడాది ఈ సంత వేలం రూ. 33.50 లక్షలకు పలకగా, ఈసారి అదనంగా రూ. 2.11 లక్షల ఆదాయం లభించింది. ప్రభుత్వ మద్దతు ధర (రూ. 35 లక్షలు) కంటే ఎక్కువ ధర పలకడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం వేలం దక్కించుకున్న రంజిత్ నాయక్‌ను సర్పంచ్, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేలం ప్రక్రియను మోరంపల్లి బంజర్, సారపాక, పినపాక పట్టీనగర్ కార్యదర్శులు భవానీ, కంది మహేష్, విజయ్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా వేలం ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పాటదారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతివనంలో విద్యుత్ మోటారు చోరీ



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 1(మనం న్యూస్):** మండల పరిధిలోని ఇరవెండి పల్లెప్రకృతివనంలో విద్యుత్ మోటారు చోరీకి గురైంది. దీనికి సంబంధించి పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్లు గుండి బాబూరావు, మహంకాళి రామారావులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్లెప్రకృతివనంలో మొక్కల సంరక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి చోరీచేసినట్లు తెలిపారు. దినచర్యలో భాగంగా పల్లెప్రకృతివనంలో మొక్కలకు నీళ్లు పెట్టాలని వెళ్లిన సిబ్బందికి విద్యుత్మోటారు చోరీకి గురైందని తెలిసి సర్పంచ్, ఉపసర్పంచ్లకు సమాచారం ఇచ్చారు. దీంతోసంఘటనా స్థలానికి వెళ్లి చూడగా విద్యుత్ మోటారు అపహరణకు గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. చోరీకి గురైన మోటారు విలువ రూ.30వేలు ఉంటుందని తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**అశ్వాపురం, ఏప్రిల్ 1( మనం న్యూస్ ):** మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో నేటి నుండి ( గురువారం) ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి ముత్యాలరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన జరిగే గ్రామసభలకు ఇంచార్జ్ అధికారులు పాల్గొని విద్య, రెవెన్యూ, హౌసింగ్, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై చర్చించనున్నారు. ప్రజలు గ్రామసభలకు సకాలంలో హాజరై తమ సమస్యలను అధికారులకు విన్నవించుకొని పరిష్కరించుకోవాలని కోరారు.



# మనం



# పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## బూర్గంపహాడ్ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం ప్రత్యేక చొరవ..

**రూ. 50 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన..**

**సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్నల ఆధ్వర్యంలో పనులు ప్రారంభం..**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 01(మనం న్యూస్):** బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారని సర్పంచ్ మందా నాగరాజు కొనియాడారు. ఆయన కృషితో మంజూరైన సుమారు రూ. 50 లక్షల నిధులతో పలు సి.సి. రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం ఉపసర్పంచ్ గుండె వెంకన్నతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పాయం వెంకటేశ్వర్లు సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో సి.సి. రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల కోసం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల మంజూరుపై గ్రామ ప్రజానీకం ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్, ఏఈ చారి, స్థానిక నాయకులు భజన సతీష్ కుమార్, చిప్పా రాజు, ప్రవీణ్, భజన ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సామూహిక అన్నప్రాసన.

**పిల్లల ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరం: సర్పంచ్ తాటి వాణి**

**కృష్ణసాగర్ ఎస్టీ కాలనీలో వేడుకగా కార్యక్రమం.. నూతన కమిటీ ఎన్నిక**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 01(మనం న్యూస్):** పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పునాది వేయడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు వనిచేస్తున్నాయని కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణసాగర్ ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అన్నప్రాసన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప సర్పంచ్ భూక్యా మోహన్ రావు తో కలిసి చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆరు నెలలు నిండిన శిశువులకు తల్లి పాలతో పాటు అదనపు పోషకాహారాన్ని ప్రారంభించాల్సిన ఆవశ్యకతను వివరించారు. శిశువుల ఆరోగ్యం మెరుగుపడటం, ఎదుగుదల సక్రమంగా ఉండటం కోసమే ఈ వేడుక నిర్వహిస్తారని తెలిపారు. తల్లులందరూ తమ పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ పుల్లమ్మ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా కొనియాడారు.అనంతరం అంగన్‌వాడీ పర్యవేక్షణ కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది సర్పంచ్ తాటి వాణిని, ఉప సర్పంచ్ మోహన్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్‌ఎం కోటేశ్వరరావు, భీముడు, పాలకవర్గ సభ్యులు బాధవత్ సురేష్, గుండి వెంకటేశ్వర్లు, మడకం దేవా, పద్దం రాజు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 92 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

**- జీఎం దుర్గం రామచందర్**
**- కార్మిక సంక్షేమంలో సింగరేణి ముందంజ**
**- డిజీఎం పర్సనల్ రమేష్.**




**మణుగూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** మణుగూరు ఏరియాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను బొగ్గు ఉత్పత్తిలో 92 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.మార్చి నెలలో 10.68 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 9.99 లక్షల 738 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంతో 94 శాతం పనితీరు నమోదైంది. అలాగే 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు ప్రోగ్రెస్సివ్ ఉత్పత్తిలో 114.90 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 105.35 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 92 శాతం సాధించామని,రవాణా విషయంలో కూడా మణుగూరు ఏరియా మెరుగైన పనితీరు కనబరిచిందని అన్నారు.మార్చి నెలలో 12.22 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా, మొత్తం సంవత్సరానికి గాను 109.82 లక్షల టన్నుల రవాణా నమోదు అయ్యిందని తెలిపారు.ఓవర్ బర్డెన్ తవ్వకాలలో మార్చి నెలలో 15 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 14.42 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వి 96 శాతం సాధించామని ,అయితే మొత్తం సంవత్సరానికి గాను 170 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి 134.71 లక్షల క్యూబిక్ మీటర్లు తవ్వడం ద్వారా 84 శాతం సాధించడం జరిగిందని తెలిపారు.

**కార్మిక సంక్షేమంలో సింగరేణి ముందంజ : డిజిఎం పర్సనల్ రమేష్.**

సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమంలోనూ పురోగతి సాధించిందని డిజిఎం పర్సనల్ రమేష్ అన్నారు. సిఎంపిఎఫ్ ఢ పెన్షన్ 111, గ్రాట్యుటీ 156 కేసులు పరిష్కరించబడ్డాయని ,సిపిఆర్ఎంఎస్ కింద 4,382 కార్డులు జారీ చేయగా, 4,124 రీన్యువల్ చేశామన్నారు.కారుణ్య నియామకాల కింద 43 మందికి ఉద్యోగాలు ఇచ్చామని ,28 కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు.ప్రమోషన్లలో 48 కేడర్, 32 టైమ్ రేటెడ్, 116 సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ ,197 కన్ఫర్మేషన్లు నిర్వహించారు.ఉద్యోగుల వివరాల్లో 10,370 ఆధార్ అప్‌డేట్లు, 8,177 ఫ్యామిలీ ఫోటోలు నవీకరించారమని,కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ డి ఎఫ్ సి,పై ఎన్ బి బ్యాంకుల్లో 2,940 ఖాతాలు తెరిచారని వాటి ఏటీఎం కార్డుల వినియోగం ద్వారా ఇన్సూరెన్స్ పొందవచ్చని తెలిపారు.హాజరు మెరుగుపరచేందుకు నెలకు 41 మందికి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం శ్రీనివాస చారి,ఏజిఎం (ఐఈడి)రాంబాబు, డిజిఎం(పర్సనల్)రమేష్, డిజిఎం(సివిల్)శివ ప్రసాద్,డివై.సిఎంఓ జ్యోతిర్మయి,డిజిఎం(ఓసి స్టోర్స్)రామకృష్ణ, క్వాలిటీ హెచ్ఓడి నాగ రమేష్,,ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్,ఎస్ఈ (ఈఢఎం),ఏరియా వర్క్ షాప్ శోభన్ బాబు,సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్,సీనియర్ (ఐటి) ప్రోగ్రామర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**- ఎంపీడీవో డి శ్రీను..**

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 1( మనం న్యూస్ ):** నేటి నుండి ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక గ్రామసభలను మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డి శ్రీను ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షతన జరిగే గ్రామసభలకు ఇంచార్జ్ అధికారులు పాల్గొని విద్య, రెవెన్యూ, హౌసింగ్, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ గ్రామసభలకు ఆయా గ్రామాల ప్రజలు సకాలంలో హాజరై తమ సమస్యలను అధికారులకు తెలియజేసి ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.



# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు..

**ఆళ్లపల్లి ఏప్రిల్ 1 (మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన అల్లపల్లి మండలంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన విరాల ప్రకారం మండల పరిధిలోని ఇప్పనపల్లి, తీగలంచ గ్రామాలకు చెందిన నందకిషోర్, ఈసం రమేష్, గొగ్గల బాబు లు ద్విచక్ర వాహనంపై ఆళ్లపల్లి మండల కేంద్రానికి వెళ్లి తిరిగి తమ గ్రామానికి వస్తున్న క్రమంలో రామానుజగూడెం కు చెందిన రవికుమార్, పగిడిదరాజు లు ద్విచక్ర వాహనంతో వెనకాల నుండి వచ్చి చింతానిగుంపు గ్రామ శివారులోని కల్వర్టు వద్ద వెనకాల నుండి ఢీకొనడంతో ఐదుగురికి గాయాలు అయ్యాయి. రోడ్డు ప్రమాదంలో గాయాలైన వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్స అందించడం జరిగిందని, అందులో వెనకాల నుండి ఢీకొన్న ద్విచక్ర వాహనదారులు రవికుమార్ పగిలిద్దరాజులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని కుటుంబ సభ్యులు మిర్యాల వైద్యం కొరకు కొత్తగూడెం తరలించడం జరిగిందని తెలిపారు.



# తండ్రి జ్ఞాపకార్థం సిమెంటు బల్లల వితరణ

**శివాలయం, వైకుంఠధామం వద్ద ఏర్పాటు చేసిన సంకా సురేష్**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 01(మనం న్యూస్:** మండల పరిధిలోని మోరంపల్లిబంజర గ్రామంలో భక్తులు, ప్రజల సౌకర్యార్థం సంకా సురేష్ అనే యువకుడు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తన దివంగత తండ్రి సంకా వీరభద్రం జ్ఞాపకార్థం సుమారు రూ. 7 వేల విలువైన రెండు సిమెంటు బల్లలను బుధవారం వితరణగా అందజేశారు. గ్రామ సమీపంలోని సంత వద్ద కొలువైన శివాలయం మరియు వైకుంఠధామం (స్మశానవాటిక) వద్ద ఈ బల్లలను ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు, వైకుంఠధామానికి వచ్చే ప్రజలు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి జ్ఞాపకాన్ని పదిమందికి ఉపయోగపడేలా చాటుకున్న సురేష్‌ను గ్రామస్థులు అభినందించారు.



# బెదిరింపులకు పాల్పడిన వారిపై ఎట్రాసిటి కేసు నమోదు చేయాలి

**- ఆదివాసీ సంఘం నాయకుడు బాబూరావు**

**చర్ల, ఏప్రెల్ 1 (మనం న్యూస్) :** చర్ల మండలం చీమలపాడు శ్రీ సిర్రాజు మహిళ ఇసుక క్వారీ ట్రైబల్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం మహిళలను ఖబర్దార్ అంటూ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించిన ప్రజాపందా పార్టీకి చెందిన కెచ్చల కల్పన, మునిగెల శివపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి సంఘం నాయకులు ఇర్ప బాబురావు డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023లో కొయ్యూరు గ్రామంలో దుబ్బ దశరథ అధ్యక్షురాలుగా సార్లమ్మ ఇసుక మహిళా సొసైటీ ఏర్పడగా అందులో సభ్యత్వం ఇప్పించమని పంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలకు చెందిన 429 మంది గిరిజన మహిళలు కోరినప్పటికీ సభ్యత్వం నిరాకరించడంతో వారంతా మాజీ జెడ్పిటిసి శాంతను తమకు న్యాయం చేయాలని ఆశ్రయించినట్లు బాబూరావు తెలిపారు. మహిళలకు న్యాయం చేసేందుకు శాంత ఆధ్వర్యంలో చీమలపాడు శ్రీ సిర్రాజు సొసైటీ ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని సుందరయ్య కాలనీకు చెందిన సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ నాయకులు పాలెం చుక్కయ్య, పాణ్యం నాగరాజు సొసైటీ సభ్యులను నగదు ఇవ్వాలని డిమాండ్ చేసింది నిజం కాదా అని నిలదీశారు. డబ్బులు ఇవ్వకుంటే గిరిజన గ్రామాలను అగ్నిగుండంగా మార్చి యుద్ధ వాతావరణం నెలకొల్పుతామని తండ్రి కొడుకులు హెచ్చరించారని ఆయన ఆరోపించారు. గిరిజనుల మధ్య గొడవలు జరిగితే దానికి బాధ్యత జిల్లా కలెక్టర్ వహించాలని హెచ్చరించింది మీరు కాదాఅని నిలదీశారు. గిరిజనుల కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న మాజీ జెడ్పిటిసి ఇర్ప శాంతను విమర్శించే హక్కు గిరిజనేతరులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. గిరిజనుల పేరుతో నకిలీ కుల ద్రవీకరణ పత్రాలను పొందటమే కాకుండా ఆర్థిక అభివృద్ధి పొందింది మీరు కాదా అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుగుతున్న శాంతను చూసి ఓర్వలేక ఆమెపై అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి వారికి గ్రామాలలో స్థానం లేదని స్పష్టం చేశారు. 2025 లో మహాజన సభను ఏర్పాటు చేసి నూతన ఇసుక సొసైటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. గిరిజనేతరులైన ప్రజాపందా పార్టీకి చెందిన కల్పన, శివ అదికారులను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసి లను ఉద్ధరిస్తున్నామని చెప్పుకునే నాయకులు ఖబర్దార్ అంటూ మహిళలను బెదిరించడం తగదన్నారు. అగ్రకుల దురహంకారంతో గిరిజన మహిళలను బెదిరించిన ప్రజాపందా పార్టీకి చెందిన కెచ్చల కల్పన, మునిగెల శివ లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెల్ల నరేష్, ఎల్లబోయిన కామరాజు, పర్సిక మంగ వేణి, తెల్లం గీత, ఇర్ప జయమ్మ, తల్లడి విజయకుమారి, తాటి జానకమ్మ, సెరెం సత్యమ్మ, మడప జయమ్మ, మడప రజిని, కట్టం ఈశ్వరి, తెల్లం గీత, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



# సెల్ టవర్ నిర్మాణం అంశంపై అదనపు కలెక్టర్ విచారణ

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 1(మనం న్యూస్):** మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సెల్ టవర్ నిర్మాణ విషయంలో గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతూ ఇటీవల కలెక్టర్కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్కు ఫిర్యాదు నేపథ్యంలో బుధవారం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాన్ని అదనపు కలెక్టర్ విద్యాచందన సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. సెల్ టవర్ నిర్మాణం ఏర్పాటు చేసే ప్రదేశం వద్ద అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను వివరించారు. । ట్రాయ్ నిబంధనల ప్రకారం సెల్ టవర్ నిర్మాణం ఉంటుందని, రేడియేషన్ ప్రభావం కూడా ఉండదని చెబుతున్నారని అయితే మండల అధికారుల బృందంచే గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మరోసారి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటామని తెలిపారు. అయితే ప్రస్తుత పరిస్థితిని కలెక్టర్కు నివేదిస్తామని తెలిపారు. ఆమె వెంట ఏపీడీ రమణ, ఎంపీడీవో జమలారెడ్డి, ఆడిట్సెల్ అధికారి సునీల్ శర్మ, సర్పంచ్ బానోత్ సరోజ, కార్యదర్శి స్పందన తదితరులు ఉన్నారు.

# చికెన్ వ్యాపారులకు మార్జిన్ సెగ..

**జిల్లావ్యాప్తంగా చికెన్ షాపులు బంద్**

**మాంసాహార ప్రియులకు చేదు కబురు**

**-- సరైన కమిషన్ లేక వ్యాపారం నడవడం లేదంటున్న దుకాణదారులు**





**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** జిల్లావ్యాప్తంగా చికెన్ వ్యాపారులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. పౌల్ట్రీ యాజమాన్యం, ట్రేడర్లు నిర్ణయిస్తున్న తక్కువ మార్జిన్ కారణంగా చికెన్ దుకాణాలు నడపడం కష్టంగా మారిందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది రోజులుగా చికెన్ ధరలు విపరీతంగా పెరగడం, మరోవైపు దుకాణదారులకు సరైన కమిషన్ అందకపోవడంతో మండలవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో మాంసాహార ప్రియులకు చికెన్ దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం, బచ్చోడు, కాకరవాయి, హైదర్‌సాయిపేట, రాజారం, సుబ్లేడు, హస్నాబాద్, మాదిరిపురం ఎక్స్ రోడ్ తదితర గ్రామాల్లో చికెన్ దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయి. పలు గ్రామాల్లో ఉదయం నుంచే చికెన్ కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు దుకాణాలు బంద్ కావడంతో నిరాశతో వెనుదిరిగారు. రోజువారీ అవసరాల కోసం, కుటుంబ అవసరాల కోసం చికెన్ కొనుగోలు చేసే వారికి తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. చికెన్ షాపు యజమానులు మాట్లాడుతూ పౌల్ట్రీ ఫారాల నుంచి సరఫరా అవుతున్న చికెన్‌పై ఇచ్చే మార్జిన్ చాలా తక్కువగా ఉందన్నారు. ఒక్క కిలో చికెన్‌పై వచ్చే లాభం చాలా తక్కువగా ఉండటంతో రోజువారీ ఖర్చులు కూడా తీరడం లేదని తెలిపారు. కూలీలకు వేతనాలు, దుకాణ అద్దె, విద్యుత్ బిల్లులు, రవాణా ఖర్చులు, ఇతర నిర్వహణ వ్యయాలు భరించడం భారంగా మారిందన్నారు. షాపులు అద్దెకు తీసుకుని కుటుంబాలను పోషిస్తున్న తమలాంటి చిన్న వ్యాపారులకు ప్రస్తుతం తీవ్ర నష్టాలు వస్తున్నాయని, వ్యాపారం కొనసాగించడం అసాధ్యంగా మారిందని వారు పేర్కొన్నారు. "చికెన్ ధరలు పెరిగినా మాకు వచ్చే మార్జిన్ మాత్రం పెరగడం లేదు. పౌల్ట్రీ యాజమాన్యం నిర్ణయించిన రేట్లకే కొనాలి, అదే సమయంలో వినియోగదారులు ధరలు ఎక్కువగా ఉన్నాయని మాపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ మాకు మాత్రం ఒక్క రూపాయి కూడా మిగలడం లేదు. ఈ పరిస్థితుల్లో షాపులు నడపడం కష్టంగా మారింది" అని పలువురు చికెన్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా చికెన్ ధరలు విపరీతంగా పెరగడంతో సాధారణ ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు దుకాణాలు కూడా బంద్ కావడంతో మాంసాహార ప్రియులకు చికెన్ పూర్తిగా అందుబాటులో లేకుండా పోయింది. గ్రామాలు, పట్టణాల్లో శుభకార్యాలు, వివాహాలు, కుటుంబ వేడుకలు, పండుగలు జరుగుతున్న సమయంలో చికెన్ దొరకక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ ఖర్చుతో మాంసాహార భోజనాలు ఏర్పాటు చేసుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. చాలామంది ఇప్పటికే శుభకార్యాలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ, చికెన్ అందుబాటులో లేకపోవడంతో కార్యక్రమాలు నిర్వహించడం కష్టంగా మారిందని అంటున్నారు. మరోవైపు, చికెన్ దుకాణాలు బంద్ కావడంతో వాటిపై ఆధారపడి జీవనం సాగించే కూలీలు, కార్మికులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దుకాణాల్లో పనిచేసే కూలీలకు పని లేకుండా పోవడంతో వారి కుటుంబాలపై కూడా ప్రభావం పడుతోంది. పౌల్ట్రీ రంగంలో ఏర్పడిన ఈ పరిస్థితి చిన్న వ్యాపారుల నుంచి వినియోగదారుల వరకు అందరినీ ప్రభావితం చేస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. చికెన్ షాపు యజమానులు పౌల్ట్రీ యాజమాన్యం, ట్రేడర్లు వెంటనే స్పందించి గిట్టుబాటు మార్జిన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దుకాణదారులకు సరైన కమిషన్ అందిస్తేనే గ్రామాలు, పట్టణాల్లో చికెన్ సెంటర్లు సజావుగా కొనసాగి, మాంసాహార ప్రియులకు చికెన్ అందుబాటులో ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద ప్రజలకు కూడా అందుబాటు ధరల్లో చికెన్ లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పౌల్ట్రీ యజమానులు, ట్రేడర్లు చర్చలు జరిపి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలి. లేకపోతే రాబోయే రోజుల్లో మరింత తీవ్రమైన ఆందోళనలు చేపడతాం" అని చికెన్ షాపు యజమానులు హెచ్చరించారు.




# నేలకొండపల్లిలో మాజీ ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

**బాధిత కుటుంబాల పరామర్శ**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలంలో వివిధ కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటించారు. . నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ కార్యదర్శి గొలుసు రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటానని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. సమస్య ఏది వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, మండల సెక్రెటరీ వెన్నెబోయిన శ్రీను, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదిరెడ్డి, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, మంగాపురంతండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, మైనార్టీ నాయకులు ఎస్కె హుస్సేన్, 7వ వార్డు నెంబర్ లింగం ఎలమంద, మాజీ వార్డు మెంబర్ కొండ కనక ప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, టౌన్ యూత్ నాయకులు గడ్డం లక్ష్మయ్య, పి సిద్దు, పి వినయ్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**నేలకొండపల్లి కళాశాల అడ్మిషన్ల ప్రచారం**

**ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి**



**నేలకొండపల్లి ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకై ప్రచారంలో భాగంగా మంగళవారంనుండి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గ్రామం తిరుగుతూ కళాశాల యొక్క సౌకర్యాలను వివరిస్తూ...ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉన్న ఏకైక మోడల్ డిగ్రీ కళాశాలన్నారు. పది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కళాశాలలో విశాలమైన తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నాయని, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు టాస్క్, కెరీర్ గైడెన్స్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్స్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కళాశాల ప్రాంగణంలోనే బాలికలకు, బాలురకు వేర్వేరు వసతి గృహాలు ఉన్నాయన్నారు. కాబట్టి కళాశాలలో ఉన్న అధునాతన సౌకర్యాలను ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డు వసంతను మర్యాదపూర్వకంగా కలిసి ముజ్జుగూడెం గ్రామంలోని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాలలో చేర్పించడానికి తమ వంతు కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వెంకట రాజం ఇతర అధ్యాపక బృందం మరియు కళాశాలలో చదివే ముజ్జుగూడెం గ్రామ విద్యార్థులు పాల్గొన్నారు.

# గోపె ఈశ్వర్ హఠాన్మరణం అత్యంత విషాదకరం

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**కూసుమంచి, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** కూసుమంచి మండల కేంద్రంలో అతి చిన్న వయస్సులోనే గోపె ఈశ్వర్ హఠాన్మరణం చెందడం అత్యంత విషాదకరం మరియు బాధాకరం అని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి తండ్రులకు చేదోడు గా ఉండవాల్సిన సమయంలో గోపె ఈశ్వర్ హఠాన్మరణం దిగ్రాబంతి కలిగిస్తుంది. గోపె ఈశ్వర్ స్వగృహంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించడం జరిగింది.కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలి చేతికి వచ్చిన కొడుకు తమకు ఒక ఆసరాగా ఉంటాడు అనుకుంటే, ఇలా చిన్న వయసులోనే హఠాన్మరణం చెందడం తో వారి కుటుంబ సభ్యుల ను ఓదార్చడం ఎవరి వల్ల కావడం లేదు. రెక్కడితినే పూట గడవని ఆ కుటుంబంను ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలి అని కోరుచున్నాము అని అన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్

**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండల మండల పరిధిలోని రాయిగూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో రాయిగూడెం గ్రామంలో 10లక్షల వ్యయంతో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణనికి గ్రామ సర్పంచ్ బోయిన వేణు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, నంబూరి రామారావు గ్రామ సెక్రెటరీ బైర్ లక్ష్మీనారాయణ, నంబూరి నరేంద్ర, లక్క నాగరాజు, బోయిన కృష్ణయ్య, పందిటి వెంకటేశ్వర్లు, కాలింగి గురవయ్య, పందిటి కోటేశ్వరరావు, జిడుగు బ్రహ్మం నాయుడు, సురేష్ ,ఎడపల్లి తిరపయ్య, ఎ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలకోసం ఆమరణ దీక్షకూ టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం

**జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ ఉద్యమమైనా రెడీ**
**దశల వారీ పోరాటానికి ఫెడరేషన్ కార్యాచరణ**
**అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలపైనా పోరాటం**
**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్)**: జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్–హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమవుతోందని వెల్లడించారు. ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఇండ్ల స్థలాల సాధన కోసం దశల వారీ పోరాటాలు చేపడుతామని తెలిపారు. తొలుత సంతకాల సేకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతామని అన్నారు. ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలు, కలెక్టరేట్ ముట్టడి, అంతిమంగా ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని వెల్లడించారు. అలాగే అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, స్కూల్, కళాశాలల ఫీజుల్లో రాయితీ... తదితరాంశాలపై కూడా సమావేశం చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డులు అత్యవసర పరిస్థితుల్లో ఏరకంగానూ జర్నలిస్టులకు ఉపయోగపడటం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు సైతం హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ల విషయంలో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కార్డులు ఇస్తున్నామని ప్రకటిస్తూనే... మరోవైపు నిబంధనల పేరుతో ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల కార్డులు ఉంటే వాటిని 44 వేలకు పెంచుతున్నట్లు ప్రకటిస్తూ... అర్హతలు, నిబంధనల పేరుతో కోత విధించే చర్యలు ఏమాత్రం సహించరానివని పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఇండ్ల స్థలాల కోసం ఇటీవల 14 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేసిన సంఘం సభ్యుడు కొరకొప్పుల రాంబాబును జిల్లా కమిటీ సన్మానించింది. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ బాలకృష్ణ, నలుబోల మధుశ్రీ, జిల్లా సహాయ కార్యదర్శులు కూరాకుల గోపి, జక్కంపూడి కృష్ణ, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణేష్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు తురగ మూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దగ్గుబాటి మాధవరావు, నూకల రామచంద్రమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ జానీ పాషా, కొత్త యాకేష్, మోహన్ రావు, బంకా వెంకటేశ్వర్లు, కె అచ్చిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మధిర, ఏప్రిల్ 1(మనం న్యూస్)**: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, మధిర డిపో ఆధ్వర్యంలో బ్లాక్ డే లో భాగంగా నేడు ఆర్టీసీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మిక హక్కులను హరించే ఈ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమానికి విరుద్ధంగా ఉన్న ఈ లేబర్ కోడ్‌లు అమలు చేస్తే ఉద్యోగ భద్రత, వేతన హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాలపై భారాన్ని మోపే ఈ నిర్ణయాలను ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు నాగుల్ మీరా, కే అరుణకుమారి, రామచంద్ర రావు, కే. వెంకన్న, జె.పద్మావతి ,ఎం. నరసింహారావు, ఎస్ అరుణ కుమారి, హరికృష్ణ,చినబాబు, రామారావు ,టి శ్రీనివాసరావు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన గ్రామ సభకు సిద్ధం

**ఎంపీడీఓ భాస్కరావు పరిశీలన**

**ముదిగొండ ఏప్రిల్ 1 (మనం న్యూస్)** ముదిగొండ మండలంలో నేడు ఉదయం నిర్వహించనున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" గ్రామ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా న్యూ లక్ష్మీపురం పంచాయతీ లో సభ నిర్వహించే ప్రాంగణాన్ని ఎంపీడీవో భాస్కర్ రావు, స్థానిక సర్పంచ్ సలీమా ఖాసీం బాబు బుధవారం స్వయంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించిన అధికారులు, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని షామియానాలు ఏర్పాటు చేయడం, తాగునీటి సదుపాయం కల్పించడం వంటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సలీమా ఖాసీం బాబు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఈ గ్రామ సభ కీలకమని, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేగల సురేష్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు అంగన్‌వాడీల పాలాభిషేకం



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్)**: అంగన్ వాడీలకు బుధవారం నుండి ఒండిపూట బడులు, మే నుండి జూన్ వరకు వేసవి సెలవులు ప్రకటించినందుకు గాను ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి, టీచర్స్ హెల్పర్స్ ఐఎన్‌టియుసి యూనియన్ గౌరవ అధ్యక్షులు కొండ పద్మ, 53వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, రాష్ట్ర ఐఎన్‌టియుసి, అంగన్వాడి ప్రధాన కార్యదర్శి సామినేని భవాని, నగర అధ్యక్షులు ఐఎన్టీయూసీ నరాల నరేష్, ఖమ్మం జిల్లా అంగన్వాడీ టీచర్స్ సంఘం జిల్లా అధ్యక్షురాలు మద్దినేని రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి. చావా సునీత వైస్ ప్రెసిడెంట్ గుండపునేని. నాగమణి ఆర్గనైజర్ కార్యదర్శి. బోయినపల్లి నీరజ, ట్రెజరర్. విఎస్‌వి నాగమణి, ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు మేడిశెట్టి రాణి, ప్రధాన కార్యదర్శి దోమల విజయలక్ష్మి, రత్నకుమారి, ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొన్నారు.




## పార్టీ బలోపేతం, విస్తరణే లక్ష్యంగా కార్యాచరణ

**–ఉపాధి హామీ పథకాన్ని పట్టణ పేదలకు వర్తింపజేయాలి**
**–పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలి**

**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్)**: భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణ, బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. అనేక దశాబ్దాలుగా పాలకులు పట్టణ పేదలను విస్మరిస్తున్నారని ఆయన తెలిపారు. సిపిఐ ఖమ్మం నగర సమావేశం బుధవారం ఎస్కె జానిమియా అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ పార్టీ నిర్మాణ కర్తవ్యాల్లో భాగంగా అన్ని డివిజన్లలోనూ సమావేశాలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. మూడు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా పట్టణీకరణ పెరిగిపోయిందని వ్యవసాయ రంగ సంక్షోభం ఇతరత్రా కారణాలతో పెద్ద సంఖ్యలో ప్రజలు పట్టణాలకు వలస వచ్చారని హేమంతరావు తెలిపారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనలో పాలకులు విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా నివాస స్థలాల సమస్య ప్రధానంగా మారిందని పాలకులు నివాస స్థలాల గురించి మాట్లాడడం లేదన్నారు. రియల్ ఎస్టేట్ పుణ్యమా అని ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో స్థలం కొనుగోలు చేసుకోలేక అద్దెలు చెల్లించలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వాలు వ్యవహరించినట్లుగానే పట్టణ పేదలను గుర్తించి నివాస స్థలాలు పంపిణీ చేయాలన్నారు. విబి జీ రాం జీ పథకాన్ని సవరించి పట్టణ పేదలకు కూడా పథకం వర్తించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్మాణ రంగం కుదేలు కావడం ఇతరత్రా సమస్యలతో ఉపాధి కరువవుతుందని ఆయన తెలిపారు. 2026 పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరణ కార్యక్రమం వేగంగా చేపట్టాలని ఏప్రిల్ 15 నాటికి –సభ్యత్వం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, వివిధ ఏరియా పార్టీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

**మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్)** : యుపిఎస్ నాగవరప్పాడు పాఠశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం సంగారావు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించవచ్చు మనం అనుకున్న లక్ష్యాలను నెరవేర్చాలంటే చదువు ఎంతో అవసరం చదువు అనేది మానవునికి మూడో కన్ను లాంటిది అందుకే అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో ముందుకు వెళ్తున్నాం కాంప్లెక్స్ హెచ్‌ఎం సిహెచ్ శ్రీహరి మాట్లాడుతూ వినయ విధేయతలు కలిగి ఉండి క్రమశిక్షణతో విజయం సాధించవచ్చని తెలియజేశారు షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ రాజు రాణి కథ చెప్పి కష్టపడి చదివి పైకి ఎదగాలని కోరారు ఉపాధ్యాయులు సిహెచ్ వి రవికుమార్ డి లింగయ్య వి వి ఎన్ రాజు మాట్లాడుతూ పట్టుదల కృషి నిరంతర శ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నృత్య ప్రదర్శన ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తోక కృష్ణయ్య (రిటైర్డ్ టీచర్) సర్పంచ్ భీమన బోయిన ఈశ్వరమ్మ ,ఉప సర్పంచ్ తోక వీరస్వామి, అంగన్వాడీ టీచర్ అక్కి కృష్ణవేణి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మీసేవ సేవలకు అంతరాయం

**– రేపటినుండి 5 వరకు నిలిపివేత**

**పాల్వంచ, ఏప్రిల్ 1(మనం న్యూస్):** మీసేవ సిస్టమ్‌లో మెయింటెనెన్స్ పనులు డేటాబేస్ మార్పులు చేయాల్సి ఉన్నందున ఏప్రిల్ 3 రాత్రి 8 గంటల నుండి 5 ఏప్రిల్ ఉదయం 8 గంటల వరకు మీసేవ సేవలు నిలిపివేయబడతాయని జిల్లా అధికారులు పేర్కొన్నారు. వినియోగదారులు అసౌకర్యాన్ని గమనించి, సహకరించాలని పేర్కొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్





**దమ్మపేట,ఏప్రిల్ 01 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మొహమ్మద్ జైనబ్బి,(90) టీడీపీ అధ్యక్షుడు ఎండి వలీపాషా,(మాతృమూర్తి)కుటుంబ సభ్యులను, మరియు బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ జిన్నా ( మాతృమూర్తి) జైనబి,కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, వారితోపాటు మాజీ ఎంపీటీసీ కాసిన శీను, మాజీ ఎంపీటీసీ షేక్ బుడే,దండా బత్తుల కాంతారావు,మహేష్,మద్దెల పుల్లారావు, శేఖర్,చిన్న బాబు, బాబురావు,తదితరులు ఉన్నారు.

## తిరుమల క్షేత్రాన్ని దర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట,ఏప్రిల్ 01 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కుటుంబ సమేతంగా కలియుగ దైవం పెద్దతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**దమ్మపేట, ఏప్రిల్ 01 :(మనం న్యూస్ )**
దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామం శివారులో గల రాజస్థాన్ దాబా సమీపంలో సత్తుపల్లి వైపు నుండి దమ్మపేటకు వస్తున్న నీలగిరి ఝాన్సీ, నీలగిరి రవికుమార్, ప్రయాణిస్తున్న టు వీలర్ను వెనుక నుండి ఒక లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టడం వలన రోడ్డుపై పడిన ఝాన్సీ 40 సంవత్సరాలు తలపై నుండి లారీ వెనక చక్రం వెళ్లడం వలన ఆమె తల నుజ్జు నుజ్జు కావటంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. యాక్సిడెంట్ సంబంధించి కందుకూరి నాగార్జున, ఫిర్యాదు వరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. అని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, తెలియజేసినారు.

# రోడ్డు ప్రమాదంలో పాదాచారుడు మృతి

**దమ్మపేట, ఏప్రిల్ 01 (మనం న్యూస్) :**
జనగాం జిల్లా తరిగొప్పుల మండలం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ చిలువేరు రమేష్ (32), హైదరాబాదులోని సింధు పార్సెల్ సర్వీస్కు చెందిన లారీని హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం కు డ్రైవింగ్ చేస్తూ వెళ్లే క్రమంలో మంగళవారం రాత్రి 8:30 గంటల సమయంలో దమ్మపేట మండలంలోని గున్నేపల్లి గ్రామ శివారులో లారీ టైర్ పంచర్ అయింది. లారీ డ్రైవర్ రమేష్ పంచర్ షాప్ కోసం వెతుకుతూ రోడ్డుపై నడుస్తూ వెళ్తున్న సమయంలో సత్తుపల్లి నుండి మొద్దులగూడెం వైపుకు వెళ్తున్న మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు( బూరుగు వంశీ, నారం నాగరాజు) ద్విచక్ర వాహనంపై వస్తు, లారీ డ్రైవర్ను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తలకు బలమైన గాయం అయ్యి రక్తస్రావం జరిగింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. డ్రైవర్ రమేష్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈ ప్రమాద ఘటనపై పార్సిల్ సర్వీస్ అశ్వరావుపేట ఏజెంట్ మౌలాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి, తెలియజేశారు .

# దాతల కోసం ఎదురు చూపు

**తండ్రి ప్రాణాలు కాపాడాలని చిన్నారుల విజ్ఞప్తి**



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన ఉబ్బువల్లి జోనేష్ (29) లుకేమియా క్యాన్సర్తో ప్రాణము కోసం పోరాడుతున్నారు. రోజూ కూలీ పని చేసి కుటుంబాన్ని పోషించే ఆయన అనారోగ్యానికి గురికావడంతో భార్య, ఇద్దరు చిన్నారి కూతుళ్లు, వృద్ధ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మంచం పట్టడంతో వారి జీవితం ఒక్కసారిగా చీకట్లోకి వెళ్లిపోయింది.ఇప్పటికే చికిత్స కోసం ఊరు ఊరుగా తిరిగి, అప్పులు చేసి ఎంతవరకు సాధ్యమో అంతవరకు వైద్యం చేయించారు. కానీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో హైదరాబాద్లో వైద్యులను సంప్రదించగా, బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ మాత్రమే చివరి మార్గమని తెలిపారు. ఈ చికిత్సకు సుమారు ₹30 లక్షలు ఖర్చవుతుందని చెప్పడంతో, చేతిలో చిల్లిగవ్వ లేకపోయిన ఈ పేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.ఇప్పటికే అప్పుల బారిన పడి, ఆస్తి పాస్తులు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబం, ఇప్పుడు దాతల సహాయం తప్ప మరో మార్గం లేక ఆశగా ఎదురుచూస్తోంది. మా నాన్నను కాపాడండి సార్ అంటూ చిన్నారి కూతుళ్లు కన్నీళ్లు పెట్టుకుంటూ వేడు కుంటుండగా, భార్య గుండెలవిసేలా ప్రాధేయ పడుతోంది. తండ్రి ప్రాణాలు కాపాడాలని చిన్నారుల ఆశలు, కుటుంబం బాధ ప్రతి ఒక్కరి మనసును కదిలిస్తున్నాయి.ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబానికి మీలాంటి దాతల సహాయం అత్యవసరం. మీరు చేసే చిన్న సహాయం కూడా ఒక ప్రాణాన్ని కాపాడగలదు, ఒక కుటుంబానికి వెలుగునిస్తుంది. మనం కలిసికట్టుగా ముందుకు వచ్చి ఈ కుటుంబానికి అండగా నిలుద్దాం. సహాయం కోసం: ఫోన్ పే : 7382234327మన చిన్న సహాయం ఒక తండ్రి ప్రాణాన్ని కాపాడి, ఇద్దరు చిన్నారి పిల్లలకు భవిష్యత్తు ఇస్తుంది

## ముగిసిన యోగా శిక్షణ కార్యక్రమం



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 1(మనం న్యూస్):** పీఎం శ్రీ గొల్లగూడెం గిరిజన ఆశ్రమం పాఠశాలలో బాలికలకు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం బుధవారం నాటితో ముగిసింది. నాలుగు మాసాల పాటు బాలికలకు యోగ టీచర్ కోమాకుల సీతారాములు శిక్షణ ఇచ్చారు . విద్యార్థులు తమ చదువుల నుండి ఒత్తిడి తగ్గించుకోవడానికి జ్ఞాపకశక్తిని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి యోగ ఉపకరిస్తుందన్నారు .విద్యార్థులు నిరంతరం యోగా సాధనను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా యోగా విన్యాసాలను ప్రదర్శించి అబ్బురపరిచారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ యోగ టీచర్ కోమాకుల సీతారాములు, కల్పన, పంజాల ఐలయ్య , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నార

# డీడీపీ ఎలిగ శంకర్‌కు ఖమ్మంలో ఘన సత్కారం



**ఖమ్మం, ఏప్రిల్ 01(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా న్యాయరంగంలో నిబద్ధత, నిజాయితీ, న్యాయపరమైన పట్టుదలకు ప్రతీకగా నిలిచిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ (డీడీపీ) ఎలిగ శంకర్ పదవీ విరమణ పొందిన సందర్భంగా, ఖమ్మం న్యాయవాదుల సంఘం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికింది. న్యాయ వృత్తిలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకున్న ఆయన సేవలను స్మరించుకుంటూ, న్యాయవాదులు, సహచరులు, శ్రేయోభిలాషులు భావోద్వేగ వాతావరణంలో ఆయనను సత్కరించారు.గత ఐదు సంవత్సరాలు రెండు నెలల పాటు ఖమ్మం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్గా, అలాగే డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్గా సేవలందించిన ఎలిగ శంకర్, అనేక కీలక క్రిమినల్ కేసుల్లో తన చట్టపరమైన పటిమ, పదునైన వాదనలు, న్యాయం పట్ల అంకితభావంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా మహిళలు, బాలలపై జరిగిన నేరాల కేసుల్లో ఆయన ప్రదర్శించిన కఠిన వైఖరి, బాధితులకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధత ఆయనను న్యాయరంగంలో ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టాయి.కోర్టు గదుల్లోనే కాకుండా, న్యాయ వృత్తిలోకి అడుగుపెడుతున్న యువ న్యాయవాదులకు మార్గదర్శకుడిగా కూడా ఎలిగ శంకర్ విశేష గౌరవాన్ని సంపాదించారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధతతో ఎలా పనిచేయాలో ఆయన తన ప్రవర్తనతోనే చూపించారని పలువురు సీనియర్ న్యాయవాదులు కొనియాడారు. ఆయన సేవలు ఖమ్మం జిల్లా న్యాయరంగంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో డీడీపీ ఎలిగ శంకర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొండపు వెంకటేశ్వరరావు, గద్దల దిలీప్, జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, కొత్త వెంకటేశ్వరరావు, గోవర్ధన్ రెడ్డి, కర్లపూడి శ్రీనివాసరావు, ఇమ్మడి లక్ష్మీనారాయణ, సింగం జనార్ధన్, పాముల దానయ్య, ఆకుల శేఖర్, జానీ మియా, మల్సూర్ లాల్ జానీ పాషా, వీరన్న, కళ్యాణి, సల్మా, నజీమా తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. ఆధ్వర్యంలో వృద్ధ, అనాధ, మానసిక వికలాంగ ఆశ్రమాలలో అన్నదానం

**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** స్థానిక స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం ఆరోహన్ – 2026 లో భాగంగా ఖమ్మం నగరంలోని పలు వృద్ధ, అనాధ, మానసిక వికలాంగ గృహాలలో బుధవారం అన్నదానం నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు విద్య, సాంకేతికత, కళాత్మక వేడుకలతో పాటు సేవాగుణం అలవర్చుకొనే క్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యాదానం ద్వారా మానసికంగా సంతృప్తి చెందుతున్నప్పటికి అన్నదానం ద్వారా ఆత్మసంతృప్తి చెందుతున్నట్లు అభిప్రాయపడ్డారు. వారి ప్రేమ మరియు పరామర్శతో జీవితంలో మర్చిపోలేని అనుభూతిని ఆస్వాదించినట్లు తెలిపారు. వివిధ ఆశ్రమాలను సందర్శించి వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా తమ సమస్యలను మరచిపోయి వారి ఆనందంలో మమేకమైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు. సామాజిక భాద్యతలో సేవా కార్యక్రమాలు ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్తులను చేయడం ద్వారా వారికి సేవాగుణంతో పాటు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని కళాశాల వైస్ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం



పట్టణంలో బల్లేపల్లిలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి బ్రదర్స్, కరుణగిరిలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి సిస్టర్స్, అల్లీపురంలోని దైవకృప ఆశ్రమం, ముస్తాఫనగర్లోని దుర్గాభవాని వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆరోహన్–2026 లో భాగంగా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో భాగమైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, కోఆర్డినేటర్ ఖాసిం పాషా, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జామియా మిలియాలో 'సివిల్స్'కు ఉచిత శిక్షణ

**–2026 ఫలితాలలో 38 మంది ఎన్నిక**

**–మైనార్టీ,ఎస్సీ,ఎస్టీ, మహిళలకు అవకాశం**

**–గడువు తేదీ మే 26**

**–మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ పాషా**



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలోని ప్రతిష్టాత్మక 'జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ' సివిల్ సర్వీసెస్ లక్ష్యంగా సాగే నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఉచిత శిక్షణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 2027లో యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరు కానున్న మైనారిటీ, యస్సీ, యస్టీ మరియు మహిళలకు ఈ సువర్ణావకాశం కల్పిస్తున్నట్లు మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందేందుకు గాను విశ్వవిద్యాలయం వారు జూన్ 6వ తేదీన మన రాష్ట్రంలో హైదరాబాద్ నందు అర్హత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, దీంట్లో మెరిట్ సాధించిన వారికి ఒక యేడాది పాటు ఉచిత శిక్షణ, భోజన, వసతితో పాటు పూర్తి స్థాయిలో ఏసీ లైబ్రరీ సౌకర్యం కూడా కల్పించటం జరుగుతుందన్నారు.యూపీఎస్సీ ఈ ఏడాది ప్రకటించిన ఫలితాల్లో జ ా వి ు య ా మిలియాలో ఉచిత శిక్షణ పొందిన 100 మందిలో ముస్లింలతో పాటు అన్ని వర్గాలకు చెందిన 38 మంది అభ్యర్థులు పలు సర్వీసులలో నియామకాలు పొందారని అన్నారు. అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను వెబ్సైట్ నందు మే 26 లోపు 1325/– రూపాయలు ప్రవేశ పరీక్ష రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, మరియు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని అన్నారు.

# ఖమ్మం జలవనరుల శాఖకు కొత్త దిశ

**– సీఈగా అదనపు బాధ్యతలు స్వీకరించిన మంగళంపూడి వెంకటేశ్వరరావుకు ఘన స్వాగతం**

**–తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) అభినందనలు**



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మంగళంపూడి వెంకటేశ్వరరావుకి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) ఖమ్మం జిల్లా యూనిట్ ఘనంగా అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ఆయనకు బుధవారం పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జిల్లాలో జలవనరుల అభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ.. మంగళంపూడి వెంకటేశ్వరరావు అనుభవం, నైపుణ్యం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి దోహదపడుతుందని అన్నారు. రైతుల సంక్షేమం, నీటి వనరుల సమర్థ వినియోగం, కొత్త ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, జిల్లాలో జలవనరుల అభివృద్ధి, ప్రజల అవసరాల తీర్చడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ కలిసి ఆయనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం సానుకూల వాతావరణంలో సాగుతూ, సహోద్యోగుల మధ్య ఐక్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మేకల గోపాలకృష్ణ, మోదుగు వెంకటేశ్వర్లు, బి. హరీష్, సతీష్, భాస్కర్, డాక్టర్ బూరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలపై సమీక్ష

**– జిల్లా కలెక్టర్ అంకిత్**

**– ఏటీసీ కళాశాలల స్థల సమీకరణ, అనుమతుల పురోగతిపై సమీక్ష**




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రియల్ 01 (మనంప్రతినిధి):** జిల్లాలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు, ఏటీసీ కళాశాలల నిర్మాణానికి సంబంధించి స్థల సమీకరణ, అవసరమైన అనుమతుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో ఐడీఓసీ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన స్థల సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యా రంగ అభివృద్ధికి ఈ సంస్థలు ఎంతో కీలకమని అన్నారు. అనుమతుల జారీ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని, ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. సంబంధిత భూముల విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా సమగ్ర పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇల్లందు తహశీల్దార్ రవికుమార్, అశ్వారావుపేట తహశీల్దార్ రామకృష్ణ , ఈ సెక్షన్ సూపరిండెంట్ స్వర్ణలత, రామవరం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేయర్



**ఖమ్మం, ఏప్రిల్ 1(మనం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సుమారు 29.50 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిమెంట్ రోడ్లు పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే మంత్రి తుమ్మల ధ్యేయమని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, ప్రజల సహకరించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి, సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మలకి, యువ నాయకులు తుమ్మల యుగంధర్కి, మేయర్కి కమిషనర్కి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. ముమ్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు. కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు. రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం అదనపు నిధులు కేటాయించాలని కోరారు. వరంగల్కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం, ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.